

పొగాకు రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి పెమ్మసాని


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




పీకే వ్యూహం ఫలించింది.. బాంకీపూర్ ఉపఎన్నికలో బీజేపీ చిత్తు


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 156 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 04-08-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఒప్పందానికి అమెరికా కట్టుబడాలి ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

- అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలన్న ఇరాన్ అధ్యక్షుడు
- శాంతి ఒప్పందానికి కట్టుబడేలా చేయాలని సూచన
- ఇదే తమ విదేశాంగ విధానంలో కీలకం అంటున్న ఇరాన్
- శత్రువుల ముప్పును తీవ్రంగానే పరిగణిస్తామన్న రక్షణ మంత్రి



ఇరాన్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందానికి అమెరికా కట్టుబడేలా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందం విషయంలో తమ దేశ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ - మిగతా 2 లో

## నాడు టైటానిక్ లో ప్రయాణికులు ఏం తిన్నారు? మెనూ ఇదే!

- ★ టైటానిక్ షిప్‌లో ప్రయాణికుల తరగతిని బట్టి భోజన సదుపాయాలు
- ★ ఫస్ట్ క్లాస్ ప్రయాణికులకు విలాసవంతమైన బహుళ రకాల వంటకాలు
- ★ సెకండ్ క్లాస్‌లో కూడా నాటి కాలానికి నాణ్యమైన ఆహారం
- ★ థర్డ్ క్లాస్ టికెట్‌లోనే భోజనం కలిపి ఉండటం నాటి ప్రత్యేకత
- ★ మునిగిపోయే ముందు రోజు రాత్రి ఫస్ట్ క్లాస్‌లో భారీ విందు



టైటానిక్ నౌక అనగానే అందరికీ దాని విషాదాంతమే గుర్తుకు వస్తుంది. అయితే, 1912 ఏప్రిల్ 15న సముద్రగర్భంలో కలిసిపోవడానికి ముందు ఆ నౌక ఒక తేలియాడే విలాసవంతమైన భవంతి. ముఖ్యంగా అందులో కల్పించిన - మిగతా 2 లో

## జగన్ డైరెక్షన్ లోనే అటవిక చర్యలు



- రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడింది: మంత్రి పార్థసారథి
- జగన్ అండతో వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతున్నారన్న మంత్రి
- కర్నూలులో దళిత కుటుంబంపై వైసీపీ ఎమ్మెల్యే దాడి అమానుషం అని వ్యాఖ్యలు
- దళితులు, మహిళలపై దాడులు జరుగుతున్నా జగన్ మౌనం దారుణమంటూ విమర్శలు
- తప్పు చేస్తే సొంత నేతలనూ చంద్రబాబు మందలిస్తారని వెల్లడి
- అరాచక శక్తులను ఉపేక్షించం, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

రాష్ట్రంలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు,

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి



- ఐకానిక్ భవనాల నిర్మాణ పనులు పురోగతిపై నారాయణ సమీక్షా సమావేశం
- నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి తెలుసుకున్న నారాయణ
- వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్న మంత్రి

రాజధాని అమరావతి పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల నిర్మాణ - మిగతా 2 లో

# రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు
- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై సమీక్ష
- రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించి, సేవలు సులభతరం చేయాలని సూచన
- పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- వివిధ శాఖల పనితీరుపై ఆర్టీజీఎస్‌లో ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ




రవాణా శాఖలో అనవసర నిబంధనలను తక్షణమే తొలగించాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించి ప్రజలకు సులభతరమైన, అవినీతి రహిత సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను

## కర్ణాటకలో కాంగ్రెస్‌లో కలకలం




- ఇద్దరు ఎమ్మెల్యేలు, మరో 10 మంది ఎమ్మెల్యేల రాజీనామా?
- మంత్రివర్గ విస్తరణతో కర్ణాటక రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి
- మంత్రి పదవిపై ఆశ పెట్టుకున్న వారు తమకు అవకాశం లభించకపోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు
- దీంతో వెంటనే తమ ఎమ్మెల్యేల పదవులకు రాజీనామా చేశారు
- ఈ వ్యవహారం కర్ణాటక రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

అధికార కాంగ్రెస్ పార్టీలో ముసలం ఏర్పడింది. ముఖ్యమంత్రిని మార్చిన కొన్ని నెలల - మిగతా 2 లో

# 'ప్రధాని వీడియో తొలగింపునకు జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి

- మెటాతో పార్లమెంటరీ ప్యానెల్ చీఫ్
- అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి
- ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు?
- అని మెటా అధికారులను ప్రశ్న




ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక ఫేస్ బుక్ పోస్టు తొలగింపు వ్యవహారంపై కమ్యూనికేషన్స్, ఐటీ పార్లమెంటరీ స్థాయీ కమిటీ తీవ్రంగా స్పందించింది. పది రోజుల్లోగా తమ వైఖరిని లిఖితపూర్వకంగా స్పష్టం చేయాలని

## సీఎం విజయ్‌కు తొలి అగ్నిపరీక్ష కావేరి జలాలపై రాజకీయ రగడ!



- కావేరి రూపంలో విజయ్‌కు తొలి రాజకీయ సవాల్
- కావేరి జలాలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు డీఎంకే డిమాండ్
- ప్రతిపక్షాల డిమాండ్‌ను తిరస్కరించిన విజయ్ ప్రభుత్వం
- ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేశామంటున్న అధికార పార్టీ
- ప్రభుత్వ వైఖరికి నిరసనగా తంజావూరులో భారీ ఆందోళనకు డీఎంకే పిలుపు

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌కు తొలి రాజకీయ అగ్నిపరీక్ష ఎదురైంది. - మిగతా 2 లో

## "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్



- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ
- పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ
- అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య

తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ - మిగతా 2 లో

## పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో అది అత్యంత బాధాకరం



- సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేవారన్న కేటీఆర్
- విద్యాశాఖలోని బెడ్స్ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారని వెల్లడి
- అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని మండిపాటు

దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డిపై తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందన్న - మిగతా 2 లో

# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి

- నిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి
- దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు
- రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య బృందం మంత్రిని కలిశారు.




నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ తో పాటు వైద్య బృందం,

# "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

మొదటిపేజీ తరువాయి – వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో అది అత్యంత బాధాకరం

మొదటిపేజీ తరువాయి – ఆరోపణలు నిజమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుదర్శన్ రెడ్డి విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలను ఏ ఒక్కరినీ వదలకుండా వేధింపులకు, టార్చర్‌కు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేవారని, ప్రభుత్వంలోని అక్రమాలను నిరంతరం బయటపెట్టేవారని కేటీఆర్ గుర్తుచేశారు. సివిల్ సప్లైస్ స్కామ్‌తో పాటు విద్యాశాఖలోని బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారని చెప్పారు. ఆ ఆధారాలను ఈడీ కార్యాలయానికి అందజేయడమే కాకుండా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారని తెలిపారు. అయితే, సుదర్శన్ రెడ్డి మరణించిన మరునాడే సుప్రీంకోర్టు నుంచి నోటీసులు జారీ అవుతూ గైడెన్స్ రావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని వ్యక్తులు ఆయన విమర్శలను తట్టుకోలేక, అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను ప్రధాని మోదీ నిలిపివేసారని సీఎం రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నారని, ఆయన చేసిన తీర్మానం కేవలం ఒక చిత్తు కాగితమని కొట్టిపారేశారు. సోనియా గాంధీ తెచ్చిన విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారా అని ప్రశ్నించారు. గురుకులాల్లో 150 మంది విద్యార్థులు చనిపోవడం, 7 వేల ఐటీ ఉద్యోగాలు పోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. గోదావరిలో నీళ్లు సముద్రం పాలు అవుతున్నా రైతాంగానికి నీళ్లందించకుండా ఎండబెడుతున్నారని మండిపడ్డారు. పంపింగ్ ద్వారా నీళ్లు మిడ్ మానేరుకు ఎలా వస్తున్నాయో తెలియని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హెలికాప్టర్లలో వెళ్లి పోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేయడం వెనుక రూ.200 కోట్లు కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు వేసిన స్కెచ్ ఉందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసే కుట్రలు సాగుతున్నాయని అన్నారు.

## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి

మొదటిపేజీ తరువాయి – నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్ లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. నిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రొబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రొబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జేలోనూ విజయవంతంగా రొబోటిక్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## ఒప్పందానికి అమెరికా కట్టుబడాలి ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

సభ్యుల మధ్య పూర్తి ఏకాభిప్రాయం ఉందని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. భవిష్యత్తులో ఇరాన్ విదేశీ సంబంధాలకు ఈ ఒప్పందమే కేంద్ర బిందువుగా ఉంటుందని పెజెష్కియాన్ అభిప్రాయపడ్డారు. "శత్రువులు తాము సంతకం చేసిన ఒప్పందాలకు కట్టుబడి ఉండేలా మనం ఒత్తిడి చేయాలి. ఈ ఒప్పందం వల్ల మన దేశంతో పాటు ఈ ప్రాంతంలోని మిత్రదేశాల భద్రత మరింత మెరుగుపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో, శత్రువుల నుంచి ఎదురయ్యే ప్రతి ముప్పును తాము తీవ్రంగా పరిగణిస్తామని, వాటిని కేవలం మానసిక యుద్ధంగా భావించి కొట్టిపారేయబోమని ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రి సయ్యద్ మజీద్ ఎబ్న్ అల్-రజా అన్నారు. ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి, నిరోధక శక్తిని బలోపేతం చేసుకోవడానికి ఈ సన్నద్ధత దోహదపడుతుందని ఆయన వివరించారు. జూన్ 18న ఇరాన్, అమెరికా మధ్య ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 60 రోజుల్లోగా తుది ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. అయితే, ఇటీవల ఇరు దేశాల మధ్య పెరిగిన ఉద్రిక్తతల కారణంగా ఈ చర్చల ప్రక్రియ ప్రభావితమైంది. గతంలో హర్మూజ్ జలసంధిలో నౌకలపై దాడులు జరిగిన నేపథ్యంలో, అమెరికా ఇరాన్ లక్ష్యాలపై దాడులు చేయగా, ఇరాన్ సైతం ప్రతిగా ఆ ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.

### నాడు టైటానిక్ లో ప్రయాణికులు ఏం తిన్నారు? మెనూ ఇదే!



మొదటిపేజీ తరువాయి – భోజన సదుపాయాలు ప్రయాణికుల తరగతిని బట్టి ఎంతో వైవిధ్యంగా ఉండేవి. వందేళ్ల తర్వాత లభించిన ఆనాటి మెనూ కార్డుల ద్వారా పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫస్ట్ క్లాస్ ప్రయాణికులకు అందించిన భోజనం యూరప్‌లోని అత్యుత్తమ లగ్జరీ హోటళ్లతో సమానంగా ఉండేది. ఇందులో ఫ్రెంచ్ వంటకాలకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారు. ఓడ మునిగిపోవడానికి కొన్ని గంటల ముందు, అంటే ఏప్రిల్ 14 రాత్రి జరిగిన విందులో ఆయిస్టర్స్, పాచ్డ్ సాల్మన్, ఫిలె మిన్యాన్, రోస్ట్ డక్లింగ్ వంటి అనేక రకాల వంటకాలను వడ్డించారు. డెజర్ట్‌లలో ఫ్రెంచ్ ఐస్‌క్రీమ్, ఎక్లెయిర్స్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సెకండ్ క్లాస్ ప్రయాణికులకు కూడా నాటి ప్రమాణాలకు అనుగుణంగా అత్యంత నాణ్యమైన ఆహారాన్ని అందించేవారు. రోస్ట్ బీఫ్, చికెన్, బేక్డ్ ఫిష్ వంటివి వీరి మెనూలో ఉండేవి. ఇక అత్యంత ఆశ్చర్యకరమైన విషయం థర్డ్ క్లాస్ భోజన సదుపాయం. ఆ రోజుల్లో చాలా నౌకల్లో థర్డ్ క్లాస్ ప్రయాణికులు తమ ఆహారాన్ని తామే సమకూర్చుకోవాల్సి వచ్చేది. కానీ టైటానిక్‌లో టికెట్ ధరలోనే భోజన వసతిని కల్పించారు. వారికి ఓట్‌మీల్, గుడ్లు, రోస్ట్ బీఫ్ వంటి పోషకాహారాన్ని వడ్డించేవారు. దాదాపు 2,200 మంది ప్రయాణికులు, సిబ్బందికి ఆహారం సిద్ధం చేసేందుకు నౌకలో భారీ వంటశాల ఉండేది. ఇందులో 19 ఓవెన్లతో కూడిన రెండు అతిపెద్ద వంటగదులు ఉండటం విశేషం. ప్రమాదం నుంచి లభించిన ఆనాటి మెనూ కార్డులు ప్రస్తుతం అమూల్యమైన చారిత్రక సంపదగా మిగిలాయి.

# జగన్ డైరెక్షన్ లోనే ఆటవిక చర్యలు

మొదటిపేజీ తరువాయి – జగన్ డైరెక్షన్ ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ పెంచి పోషిస్తున్న రౌడీ మూకల ఆటవిక చర్యలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఆ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజు దగ్గరపడిందని ఆయన హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతల దిగజారుడు రాజకీయాలపై విరుచుకుపడ్డారు. "ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుకు బాటలు వేస్తుంటే, మరోవైపు ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేని వైసీపీ.. యువతను గంజాయి, రౌడీయిజం వైపు మళ్లించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. కులాల మధ్య చిచ్చుపెట్టడం, విధ్వంసం సృష్టించడమే వైసీపీలో కొనసాగడానికి అర్హతగా మారింది. తప్పు చేసి దొరికిపోయాక, 'రాజకీయ కక్ష సాధింపు' అంటూ సోషల్ మీడియాలో ఏడవడం ఆ పార్టీకి అలవాటైంది" అని పార్థసారథి ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఒక దళిత కుటుంబంపై బరిసెలు, మారణాయుధాలతో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని మంత్రి తీవ్రంగా ఖండించారు. "ఒక దళిత సోదరి ఇంట్లోకి చొరబడి, ఆమె బట్టలు చించి అవమానించి, పైగా బాధితులే బట్టలు చించుకున్నారని సిగ్గులేకుండా ప్రచారం చేయడం వైసీపీ నీచ రాజకీయాలకు పరాకాష్ఠ. శ్రీకాకుళంలో మహిళా సీఐని అవమానించిన ఘటన నుంచి నేటి వరకు దళితులు, మహిళలపై వైసీపీ నేతల దాడులు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 45 ఏళ్లు దాటిన గొర్రెల కాపరి మరణంపై జగన్ చేసిన వ్యాఖ్యలు, పేదల ప్రాణాలంటే ఆయనకున్న చులకన భావాన్ని, విపరీత మనస్తత్వాన్ని బయటపెట్టాయని అన్నారు. తమ పార్టీ నేతలు తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు మందలించి సరైన మార్గంలో పెడతారని, కానీ జగన్ మాత్రం తన పార్టీ నేతల అరాచకాలకు అండగా నిలుస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నారని పార్థసారథి విమర్శించారు. "నా ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ అని ఎన్నికల ముందు నాటకాలు ఆడిన జగన్, ఇప్పుడు అదే దళితులు, బలహీన వర్గాలపై దాడులు జరుగుతుంటే ఎందుకు నోరు మెదపడం లేదు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ఎంతటివారైనా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని, దోషులకు కఠిన శిక్షలు తప్పవని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఇటువంటి అరాచక శక్తులను కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి

మొదటిపేజీ తరువాయి – పనుల పురోగతిపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పనుల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఏజీఐసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల్‌రెడ్డితో పాటు పలువురు చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అమరావతి ల్యాండ్‌మార్క్‌లుగా నిలవనున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ఏయే దశల్లో ఉన్నాయనే వివరాలను నారాయణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా నిర్మాణాలు నిలిచిపోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు (టార్గెట్స్) ప్రకారమే రాజధాని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థలకు, అధికారులకు మంత్రి నారాయణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

మొదటిపేజీ తరువాయి – ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం కీలక సూచనలు చేశారు. రవాణా శాఖలో సంస్కరణలకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు, ఫారం-5బీ వంటి పరీక్షల తొలగింపు ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా చూడవచ్చని తెలిపారు. ఈ చర్యలతో ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దశలవారీగా ఈ సంస్కరణలను అమలు చేసేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, వీలైనంత త్వరగా అనవసర నిబంధనలను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేని వ్యవస్థను రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై కూడా సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నందున కృష్ణా బేసిన్‌లోకి నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందని, కృష్ణా, గోదావరి నదుల నుంచి వచ్చే వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. వర్షాభావం కారణంగా భవిష్యత్తులో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, దీనికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని, ల్యాబ్ నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'ప్రధాని వీడియో తొలగింపునకు జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి'

మొదటిపేజీ తరువాయి – పార్లమెంటరీ ప్యానెల్ సోమవారం మెటాను కోరింది. దీనిపై మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలని ప్యానెల్ ఛైర్మన్? నిషికాంత్ దుబే సోమవారం అన్నారు. కాగా, మెటా బాధ్యతను నిర్ధారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ఇతర సభ్యులు డిమాండ్ చేశారు. సామాజిక, డిజిటల్ వేదికలు- వాటి నియంత్రణ' అనే అంశంపై చర్చించేందుకు బీజేపీ సభ్యుడు దుబే నేతృత్వంలోని కమిటీ ఈ సమావేశం నిర్వహించింది. ఈ పార్లమెంటరీ ప్యానెల్ సమావేశం మూడు గంటలకు పైగా జరిగింది. కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీటీ) కార్యదర్శి ఎస్. కృష్ణన్, స్నాప్‌చాట్, గూగుల్, ఎక్స్, మెటా (ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్), యూట్యూబ్ వంటి సామాజిక, డిజిటల్ మీడియా వేదికల ప్రతినిధులు కమిటీ ముందు హాజరయ్యారు. "ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు?" అని మెటా అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో పొరపాటు జరిగిందని మెటా అధికారులు క్షమాపణలు చెప్పారు. అయితే, క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది. వీడియోను తాత్కాలికంగా తొలగించడానికి కారణమైన మెటా అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేసినట్లు సమాచారం. తమ ప్లాట్‌ఫారమ్‌లలో ఉన్న వివాదాస్పద, అభ్యంతరకరమైన కంటెంట్‌పై కంపెనీ తీసుకున్న చర్యల వివరాలను కూడా మెటాను సభ్యులు కోరినట్లు తెలుస్తోంది. మెటా భారతదేశం నుంచి భారీ ఆదాయాన్ని సంపాదిస్తున్నప్పటికీ, ఈ దేశ చట్టాలను పాటించడం లేదని ఎత్తి చూపారు. సోషల్ మీడియాలో అసమ్మతికి చోటు ఉండటం తప్పనిసరి అని, ప్రభుత్వ వ్యతిరేక కంటెంట్‌ను దేశద్రోహంగా పరిగణించకూడదని ప్యానెల్‌లోని ప్రతిపక్ష ఎంపీలు అన్నట్లు తెలుస్తోంది. "ఆ వీడియోను ఐదు గంటల పాటు తొలగించినట్లు వారే (మెటా) అంగీకరించారు. రాత్రి 12:30 నుంచి ఉదయం 5:00 గంటల వరకు అది అందుబాటులో లేకుండా పోయింది. ఇది చాలా తీవ్రమైన విషయం. ఇలా మెటా ఒక వీడియోను తొలగించడం ఇది మొదటిసారి కాదు. 2024లో మార్క్ జుకర్‌బర్గ్ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని అస్థిరపరచడమే వారి మనస్తత్వం. ప్రధానమంత్రి వీడియోను ఐదు గంటల పాటు తొలగించారు. వారు హోం వ్యవహారాలు, ఐటీ మంత్రిత్వ శాఖల ఆదేశాలను వినరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియోను తొలగించినందుకు మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలి. ఒకవేళ జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పకపోతే, సెక్షన్ 79 కింద వారికి ఉన్న సేఫ్ హార్బర్ రక్షణను వెనక్కి తీసుకోవాలి." అని దుబే అన్నారు. సమాచార సాంకేతిక చట్టంలోని ఈ నిబంధన ప్రకారం, సోషల్ మీడియా నెట్‌వర్క్‌లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ ప్లాట్‌ఫారమ్‌లోని థర్డ్-పార్టీ కంటెంట్‌కు చట్టపరంగా బాధ్యత వహించరు.

### ఇంతకీ ఏం జరిగింది?

నీట్ – యూజీ 2026 పరీక్షల అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు దిల్లీలోని జంతర్ మంతర్? వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే జులై 23న ప్రధాని మోదీ మొదటిసారిగా నేరుగా యువతను ఉద్దేశించి ఫేస్?బుక్? వేదికగా మాట్లాడారు. అందులో పరీక్ష పేపర్ లీకేజీలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకోసం మరింత కఠినమైన చట్టపరమైన నిబంధనలను కేంద్ర మంత్రివర్గం ముందుకు తీసుకువస్తామని తెలిపారు. అయితే ఫేస్ బుక్ జులై 28 తెల్లవారుజామున ఈ వీడియో యాక్సెస్?ను కొద్దిసేపు నిలిపివేసింది. ఫలితంగా మోదీ పెట్టిన వీడియో పోస్టు కనిపించకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా పరిగణించింది. ప్రధాని మోదీ పోస్టు ఎందుకు తొలగించారో చెప్పాలంటూ, మెటా గ్లోబల్ పబ్లిక్? పాలసీ హెడ్?కు ఐటీ మంత్రిత్వశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో దిగి వచ్చిన మెటా కేంద్ర ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది. "ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను పొరపాటున తొలగించడం జరిగింది. ప్రస్తుతం దీనిని తిరిగి పునరుద్ధరించాం" అని మెటా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

# కర్ణాటకలో కాంగ్రెస్‌లో కలకలం

మొదటిపేజీ తరువాయి – తర్వాత మరో విడత మంత్రివర్గ విస్తరణ చేపట్టగా.. ఆ పార్టీలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. మంత్రివర్గంలో స్థానం ఆశించిన ఎమ్మెల్యేలు అవకాశం లభించకపోవడంతో వారంతా తీవ్ర నిరాశ చెందారు. మంత్రి పదవి లభించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి లోనయిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేయగా.. మరికొందరు ఎమ్మెల్యేలు రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపాయి. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో మరో తీవ్ర సంక్షోభం వచ్చింది. ముఖ్యమంత్రి పదవి మార్చిన కొన్ని నెలలకే అధికార కాంగ్రెస్ పార్టీలో ముసలం ఏర్పడింది. పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఓ ఎమ్మెల్యే రాజీనామా చేయడం సంచలనం రేపుతోంది. మరో పది మంది ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయనున్నారనే వార్తతో కన్నడ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కర్ణాటక రాజకీయాల్లో ఏం జరుగుతుందో తెలుసుకుందాం. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ఓ ఎమ్మెల్యే రాజీనామా చేయగా అదే దారిలో మరో పది మంది రాజీనామా చేయనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కేబినెట్ విస్తరణతో నిరాశ చెంది ఎమ్మెల్యే పదవికి విజయపుర కాంగ్రెస్ ఎమ్మెల్యే యశ్వంత్రయ గౌడ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఆమోదం కోసం స్పీకర్‌కు పంపారు. రేపు ఉదయం 10 గంటలకు బేలూరు ఎమ్మెల్యే గోపాలకృష్ణ కూడా రాజీనామా చేయనున్నారు. మరో పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయనున్నట్లు తెలియడంతో రాజకీయాలు హాట్‌హాట్‌గా మారాయి. 'నేను నాలుగు దశాబ్దాలుగా కర్ణాటక రాజకీయాల్లో ఉన్నా. నాకు ఆవేదన కలిగింది' అని యశ్వంతరాయ పాటిల్ తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీని వీడటంపై తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. 'నేను ఎమ్మెల్యే పదవికి, రాష్ట్ర అటవీ పరిశ్రమల సంస్థ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయబోతున్నా. ముఖ్యమంత్రులు లేదా మంత్రుల పిల్లలైతేనే మీకు మంత్రి అయ్యే అవకాశం లభిస్తుంది. నేను ఎమ్మెల్యే పదవికి, నాకు కేటాయించిన బోర్డు ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తా' అని ఎమ్మెల్యే బేలూరు వేణుగోపాల్ తెలిపారు. రాజీనామాల విషయమై ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. 'చాలా మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరికీ పదవులు ఇవ్వడం సాధ్యం కాని విషయం. గతంలో సిద్ధరామయ్య మంత్రివర్గంలో నాకు కూడా మంత్రి పదవి దక్కలేదు. కానీ ఆ తర్వాత నేను మంత్రిని అయ్యాను కదా? అదేవిధంగా భవిష్యత్తులో అందరికీ అవకాశాలు కల్పిస్తాం. ప్రస్తుతం నేను లోక్ భవన్‌కు వెళ్తున్నా' అని సీఎం శివకుమార్ తెలిపారు.

# సీఎం విజయ్‌కు తొలి అగ్నిపరీక్ష.. కావేరి జలాలపై రాజకీయ రగడ!



మొదటిపేజీ తరువాయి – దశాబ్దాలుగా నలుగుతున్న కావేరి జలాల వివాదం విషయంలో ఆయన వైఖరి ఇప్పుడు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఆయన ప్రభుత్వం తిరస్కరించడంతో రాజకీయ వేడి రాజుకుంది. కావేరి సమస్యపై వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష డీఎంకే, ఇతర పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. అయితే, ఈ డిమాండ్‌ను విజయ్ నేతృత్వంలోని టీవీకే (తమిళగ వెట్రి కళగం) ప్రభుత్వం తోసిపుచ్చింది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు ఈ అంశాన్ని వాడుకుంటున్నాయని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని ఆరోపిస్తోంది. ఈ విషయంపై టీవీకే సీనియర్ నేత సీటీఆర్ నిర్మల్ కుమార్ స్పందిస్తూ.. "ఇప్పటికే అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా తీర్మానం చేశాం. అలాంటప్పుడు మళ్లీ అఖిలపక్ష సమావేశం ఎందుకు? కేవలం మా ముఖ్యమంత్రికి సమస్యలు సృష్టించాలనే డీఎంకే చూస్తోంది తప్ప, తమిళనాడు సంక్షేమం వారికి పట్టదు" అని విమర్శించారు. గతంలో కావేరి వివాదం తీవ్రమైనప్పుడు డీఎంకే, ఏఐఏడీఎంకే ప్రభుత్వాలు అఖిలపక్ష సమావేశాలు నిర్వహించాయి. కానీ, టీవీకే ప్రభుత్వం భిన్నమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ఈ సమస్యపై చర్చించేందుకు సీఎం విజయ్ నేరుగా బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడాలని భావించినా, అక్కడి ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఆ పర్యటన రద్దయినట్లు సమాచారం. ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు (ఆగస్టు 3న) తంజావూరులో రైతుల సమస్యలు, కావేరి అంశంపై భారీ నిరసన చేపట్టాలని డీఎంకే నిర్ణయించింది.

అఖండ భూమి
మంగళవారం 04-08-2026

## సస్పెండ్ అయిన డి ఎం అండ్ హెచ్ ఓ పై ఏసీబీ విచారణ జరిపించాలి

ఆంధ్రప్రదేశ్ గిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి "కూడ రాధాకృష్ణ."



**పాడేరు (కొయ్యూరు) అల్లూరి జిల్లా ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల సస్పెండ్ అయిన అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై ఏసీబీ విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.వారు మాట్లాడుతూ: పాడేరు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో వివిధ విభాగంలో పనిచేస్తున్న జిల్లాస్థాయి అధికారులను వారి బాధ్యతలను వారికి చేయనివ్వకుండా, విధులను నామమాత్రంగానే చేపిస్తూ, హార్దిక లావదేవులు తన కనుసనంలోనే కొనసాగించేవారు. ఉదాహరణకు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియమించిన బప్పర్ డాక్టర్స్ కు వారి విధులు నిర్వహించకుండా అత్యంత జూనియర్ డాక్టర్ లను జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగింది. ఆదివాసి ప్రాంతంలో ఎక్కువగా మలేరియా విష జ్వరాలు ప్రబలుతున్న ప్రాంతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాడేరులో విధులు నిర్వహించి సస్పెండ్ అయి నేటి వరకు అల్లూరి జిల్లాలో ఉన్న 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏ సిటీ కిడ్స్, ప్రైమ క్వీన్ టాబ్లెట్లు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరపర చేయలేదు, ఇలాంటి అనేక అక్రమాలు జరిగిందని పలు ఆరోపణలు ఉన్నాయి కనుక సస్పెండ్ అయిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పై ఏసీబీ విచారణ జరిపించాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజల మేలు కోసమే కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆలోచిస్తుంది

పెరిగిన బియ్యం ధరలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు...

బాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్ వారి తగ్గింపు ధరలతో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ప్రజల మేలు కోసమే కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. పెరిగిన బియ్యం ధరలతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కోకుండా పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ ముఖ్యమంత్రికి నివేదించడం ఆయన వెంటనే సఫలీకృతం చేసి ఆగస్టు ఒకటో తేదీ నుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రైతుబజార్లు, రైస్ మిల్ వారి ఔట్లెట్ల స్టోర్ల లోను ఏర్పాటు చేసి బయట మార్కెట్ కన్నా ధర తగ్గించి బియ్యం అమ్మకాలు చేపట్టిందన్నారు. సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కొత్త బైరవకృష్ణ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్ ఏర్పాటుచేసిన సన్న బియ్యం అమ్మకం కేంద్రాన్ని టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సహకారంతో ఒకేసారి 150 రైతు బజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.65కు విక్రయిస్తుండగా.. ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లో అదే బియ్యాన్ని రూ.52కే అందిస్తారని, బీపీటీ రా బియ్యాన్ని అంటే పచ్చిబియ్యాన్ని రూ.58 నుంచి ఎనిమిది రూపాయలు తగ్గించి 50 రూపాయలకే విక్రయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, కొత్త హరికిషన్, కొత్త నిఖిల్, దాసరి సీతారామకృష్ణ,వేములకొండ జోగారావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముండ్రు ఎర్రబాబు, కొత్త రాము, గల్లా శ్రీను, ఎమ్మార్వో రమేష్, ఆర్ ఐ మంగపతి నాయుడు, సెక్రటరీ శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా క్షేమం కోసం తొమ్మిది రోజుల భవాని దీక్ష పూర్తి చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ 9 రోజుల భవాని దీక్షను విజయవంతంగా పూర్తి చేసి, దీక్ష విరమణ కోసం విజయవాడ ఇంద్రకీలాద్రికి బయలుదేరి వెళ్లారు. ప్రజల క్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం విజయవాడ కనకదుర్గ అమ్మవారి భవాని మాల ధరించి దీక్ష చేపట్టారు. దీక్ష విరమణకు ముందుగా జగ్గంపేటలోని శ్రీ రావులమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, "ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ కోసం జగన్మాత దుర్గాదేవి కృప కోసం 9 రోజుల భవాని దీక్ష చేపట్టి పూర్తి చేశాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, బుర్రి సత్తిబాబు, మారిశెట్టి రాధా, తుమ్మల కిషోర్, గల్లా శ్రీను, మొరుకుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి

టిడిపి నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున



**దేవనకొండ ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, రైతులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున పిలుపునిచ్చారు.సోమవారం నాడు దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు అక్షిత చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో 50% రాయితీపై స్ప్రే పంపుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కప్పట్రాళ్ల మల్లికార్జున రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు:

**రాయితీ పరికరాలు:** సబ్సిడీపై వివిధ రకాల ట్రాక్టర్ ఇంప్లిమెంట్స్ పంపిణీ.

**తోటబడి రైతుల ప్రోత్సాహం:** హార్టికల్చర్ రైతులకు ప్రత్యేకంగా ప్యాక్ హౌస్ ల మంజూరు.

**పెట్టుబడి సాయం:** 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం.

**ఇతర సంక్షేమ పథకాలు:** గోకులం షెడ్లు, డ్రిప్ ఇరిగేషన్ లాంటి అనేక రకాల మౌలిక సదుపాయాల కల్పన.

రైతుల సంక్షేమం కోసం 50% రాయితీతో స్ప్రే పంపులు అందిస్తున్న అక్షిత చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అంజి స్వామికి మల్లికార్జున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న రాముడు, చిన్న వెంకప్ప, రాఘవేంద్ర, పరమాల నాగేష్, బాట మీద రాజు, కోలంట్ల తిమ్మప్ప, నాగరాజు, భీమన్న.రైతులు: రామనాయుడు, పెద్దయ్య, సతీష్, సుంకన్న, నాగప్ప మరియు ఇతర గ్రామస్తులు

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణ








**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం కు చెందిన సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొనిసరస్వతి విద్యా మందిరంలో చదువు చున్న సుమారు 40 మంది అనాథ చిన్నారులకు విద్యార్థులకు పుస్తకాలను ఈ రోజు అందజేశారులి. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో దాత ఆకులేటి మల్లికార్జున్ రెడ్డి ఆర్థిక సహకారంతోవిద్యార్థులకు పుస్తకాలను, జామెంటరీ బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ, పేద విద్యార్థులకు, అనాథ విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో సాయి ట్రస్ట్ ద్వారా విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ కేంద్ర సుధాకర్ మూర్తి సరస్వతీ విద్యా మందిర్ కార్యదర్శి రమణ మూర్తి ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర నరేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు పరిహారంగా ఇవ్వాలి.

బ్యాంకుల్లో ఉన్న రైతుల అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలి..

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి..

దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ, ఏపీ రైతు సంఘం భారీ ధర్నా..




**దేవనకొండ 03 ఆగస్టు (అఖండ భూమి న్యూస్):** తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి బ్యాంకుల్లో ఉన్న రైతుల అన్ని రకాల అప్పులు రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే, మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం.నరసరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకాశం వైపు ఆశగా చూస్తూ విత్తనాలు చల్లిన రైతన్నకు ఈ ఏడాది ప్రకృతి తీవ్ర నిరాశనే మిగిల్చిందన్నారు. కర్నూలు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు ఇప్పుడు పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. కుటుంబ పోషణ ఎలా చేయాలన్న ఆందోళనలో అనేక మంది రైతులు రోజులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతు కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు చెల్లించిన పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించి, ఇప్పటికే రైతులు చెల్లించిన ప్రీమియం మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో తిరిగి జమ చేయాలని కోరారు. అలాగే కరువు కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి రైతు కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, పంట నష్టానికి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 18న కర్నూలు కలెక్టర్ కార్యాలయము ఎదుట రైతులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.రాజకీయాలకు అతీతంగా రైతు సోదరులంతా ఈ ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రైతాంగ సమస్యలపై దేవనకొండ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై. కండప్ప, సీపీఐ మండల సమితి సభ్యులు సిపిఐ రైతు సంఘం నాయకులు బజారి వీరాంజి హరిచంద్ర బాలాజీ ఈరన్న గొల్ల నాగరాజు కిష్టన్న మహేశ్వరప్ప సుబ్బయ్య శెట్టి నరసింహులు పెద్ద రంగన్న చంటి భాస్కర్ లక్ష్మన్న శ్రీనివాసులు మద్దిలేటి నరేష్ రవి నరసింహులు రామాంజి పలువురు రైతులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బియ్యం అమ్మకానికి మరియు రైస్ మిల్లర్ల స్పెషల్ పాయింట్ల ప్రారంభోత్సవం

టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం.

అనగాని శివప్రసాద్.

ఎం ఆర్ కె మూర్తి.

పూషాడపు కుమారస్వామిలి .





**చెరుకుపల్లి, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెరుకుపల్లి లో తక్కువ ధరలో బియ్యం విక్రయించడానికి 115 రైతు బజార్ కౌంటర్లలో మరియు 500 రైస్ మిల్లర్స్ ప్రత్యేక పాయింట్లలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ శ్రీమతి శ్రీదేవి, చెరుకుపల్లి తాసిల్దార్ సురేష్ మరియు చెరుకుపల్లి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యాజమాన్యం కీలక భాగస్వాములుగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్య వారు వివిధ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ, తక్కువ ధరలో బియ్యం అమ్మకం ద్వారా స్థానిక మనుషులకు లాభం చేకూర్చాలని, రైస్ మిల్లర్ల ప్రత్యేక పాయింట్లు ద్వారా సరఫరా వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. పెట్టుబడి, ప్రాసెసింగ్ మరియు సరఫరా వ్యాఖ్యానాలపై రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యాజమాన్యం ప్రత్యేక చూపు పెట్టినట్లు తెలిపారు. అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ, "రైతుల సముదాయం మరియు వినియోగదారులు ఇద్దరికీ దీనివల్ల నేరుగా లాభం కలుగుతుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు అమలు అవడంతో సరసమైన ధరకే బియ్యం అందుబాటులోకి వస్తుంది" అని అన్నారు. దీనితో పాటు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల ద్వారానే చేపట్టిన 'డోర్ టు డోర్' కార్యక్రమం కూడా చెరుకుపల్లి కొత్తపేటలో ఈ రోజు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్ మరియు స్థానిక టిడి పి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం యొక్క సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వారు పాలసీలు, పథకాలు, పింఛన్లు, రైతు భరోసా, దిక్సూచకులు వంటి కార్యక్రమాల గురించి కరపత్రాలను పంపిణీచేశారు మరియు ప్రజల ప్రశ్నలకు సమాధానమివ్వడం ద్వారా అవగాహన పెంచారు. నేతలు ప్రజా సమస్యలను సక్రమంగా సేకరించి సంబంధిత అధికారులు కు తెలియజేస్తామని, తద్వారా అభివృద్ధి పథకాలు ఫలప్రదంగా అమలుకావాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కె మూర్తి, మల్లాది రామకృష్ణ, పుషాడపు కుమారస్వామి, దివి రాంబాబు, విశ్వం శెట్టి శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు









**శ్రీశైలం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి.ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

## తల్లి పాలు ముద్దు..... డబ్బా పాలు వద్దు....

అంగన్వాడి సూపర్వైజర్ కే విజయ కుమారి






**నాతవరం ఆగస్టు 3 అఖండ భూమి న్యూస్ :** నాతవరం మండలంలో గల గన్నవరం వైబి పట్నం గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలలో సోమవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవములు సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ కమిలి విజయ కుమారి హాజరై తల్లిపాలు ప్రాముఖ్యతపై వివరించారు బిడ్డ పుట్టిన గంటలోనే శిశువుకి తల్లిపాలు ఇవ్వడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మొదటి ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలే శిశువుకు ఉత్తమ ఆహారము అని ఆమె తెలిపారు తల్లి పాలు శిశువుకు శారీరక. మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని తల్లుల్లో కూడా ఆరోగ్య సమస్యలు తగ్గించటంలో కీలక పాత్ర పోషిస్తాయని గర్భిణీలు బాలింతలు సమతుల్య పోషకాహారం తీసుకోవాలని పరిశుభ్రత పాటిస్తూ శిశు సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ షేక్ రసూల్ బి. బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 78 మంది లబ్ధిదారులకు 92,37,587 విలువైన చెల్లింపులు.

రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్.




**రేపల్లె ఆగస్టు 3 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. అఖండ భూమి న్యూస్ )** నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) ద్వారా 78 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 92,37,587 విలువైన చెక్కులు మరియు ఎల్వోసీ పత్రాలు పంపిణీ చేయబడాయిః రాష్ట్ర పరిపాలన అందిస్తున్న ఏకగ్రీవ సహకారం కింద, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మానవీయ దృష్టి మరియు సంకల్పం మేరకు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సల భారం నుంచి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రజల ఆరోగ్య సంరక్షణను ప్రధాన ధ్యేయంగా తీసుకొని, ఈ రోజున మొత్తం 78 మంది లబ్ధిదారులకు సముచితంగా ఎంపిక చేయబడిన రుసుం/చికిత్సా సహాయ నిధులు ( సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు) మరియు ఎల్వోసీ పత్రాలు వికేంద్రీకరించి అందజేసినట్టుగా ప్రకటించబడింది.

**ఈ కార్యక్రమం ద్వారా:** అత్యవసర వైద్య ఖర్చులు మరియు శస్త్రచికిత్సల కోసం ఆర్థిక భారంని తగ్గించడం, సంక్షేమ సేవల సమయోచిత పంపిణీ ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడం, పదేపదే ప్రభుత్వ విధానాలు పేద ప్రజల హితం కోసం పని చేస్తున్నాయని బలపరచడం ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, అవసరమైతే మరిన్ని పథకాలు మరియు సహాయ చర్యలు కూడా చేపడుతుందని తెలియజేశారు.

అఖండ భూమి

మంగళవారం 04-08-2026

# సాంకేతిక పరిజ్ఞానంతో 41 సెల్ ఫోన్లు రికవరీ

బాధితులకు అందజేసిన సీఐ అజయ్‌కుమార్

సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ సమయంలోనే గుర్తింపు

**అఖండ భూమి ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రజలు పోగొట్టుకున్న,చోరీకి గురైన రూ.8 లక్షల విలువైన 41 సెల్‌ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం సీఐ కె అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఐటీ కోర్ బృందం, క్రైమ్ టీమ్ సంయుక్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈ సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం యర్రగొండపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ అజయ్‌కుమార్ బాధితులకు వారి సెల్‌ఫోన్లను అందజేశారు.




### ప్రజల ఫిర్యాదులపై వేగంగా స్పందన

ఈ సందర్భంగా సీఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, సాంకేతిక ఆధారాలతో తక్కువ సమయంలోనే 41 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. ఇందుకు కృషి చేసిన పోలీసు సిబ్బంది, ఐటీ కోర్, క్రైమ్ బృందాలను ఆయన అభినందించారు.




### పోలీసులకు బాధితుల కృతజ్ఞతలు

చోరీకి గురైన, పోగొట్టుకున్న తమ సెల్‌ఫోన్లు తిరిగి అందడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డీఎస్పీ, సీఐ అజయ్‌కుమార్, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలు గాలికొదిలేసి నిధుల దోపిడీ చేశారు

వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు

**పుల్లలచెరువు, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రంలోని అంజనపురంలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ పుల్లలచెరువు వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.అంజనాపురం కాలనీ వాసులు ఎన్నో రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. తక్షణమే తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టి డీప్ బోరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి అధికార యంత్రాంగం, కూటమి నాయకులకు వారికి నచ్చిన విధంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. మండలానికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రజల అవసరాలకు వినియోగించకుండా కూటమి నాయకులే తమకు అనుకూలంగా మళ్లించుకున్నారని విమర్శించారు.గ్రామాల్లో చిన్నచిన్న అభివృద్ధి పనులు కూడా చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వంటి కనీస వసతులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల కష్టాలను పరిష్కరించాల్సిన వారు తమ బాధ్యతలను విస్మరించి, అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.మండలంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, ఎక్కడ చూసినా మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అయినప్పటికీ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కూటమి నాయకుల ప్రయోజనాలకే అధికారులు పని చేస్తున్నారని విమర్శించారు.ప్రజల కోసం కేటాయించిన నిధులు ప్రజలకే ఖర్చు కావాలే తప్ప కొందరి స్వార్థ ప్రయోజనాలకు వినియోగించకూడదని హితవు పలికారు. అభివృద్ధి పనుల విషయంలో మండలంలో "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా పరిస్థితి ఉందని, ఏ గ్రామంలో చూసినా సమస్యలే కనిపిస్తున్నాయని అన్నారు.ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సి ఉండగా, కూటమి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు.అధికారులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి, అభివృద్ధి పనులపై దృష్టి సారించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# డోన్ నియోజకవర్గం ప్యాపిలి పట్టణంలో వైభవంగా "రెండు సంవత్సరాల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం

**నంద్యాల జిల్లా, డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థవంతమైన నాయకత్వంలో ప్యాపిలి పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని 32వ బూత్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రెండు సంవత్సరాల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు,ఉ టీడీపీ రాష్ట్ర యువ నాయకులు చల్లా అనుదీప్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చల్లా అనుదీప్ కుమార్ మాట్లాడుతూ... "నారా చంద్రబాబు నాయుడు గారి విజన్, కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో డోన్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు విరబూసాయి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది" అని పేర్కొన్నారు. అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి మాట్లాడుతూ... "కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరుతున్నాయి. రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు గారు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి పాలన సాగుతోంది" అని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పాంప్లెట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజలకు వివరించి వారితో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి గారు, మాజీ వీఽజ చల్లా వీరాంజనేయులు గారు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు ఉ టీడీపీ రాష్ట్ర యువ నాయకులు చల్లా అనుదీప్ కుమార్ గారు, టీడీపీ మైనారిటీ సెల్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్బర్ వలి గారు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి: మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా






**చిలకలూరిపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, యువనేత నారా లోకేష్ సారథ్యంలో నిర్వహిస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం చీరాల నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగుతోంది.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్యతో పాటు, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చీరాల నియోజకవర్గ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ కరీముల్లా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కూటమి పార్టీ నాయకులు, సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

### చీరాల రైతు బజార్‌లో రైస్ కౌంటర్ ప్రారంభం

అనంతరం చీరాల రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన నూతన రైస్ కౌంటర్‌ను ఎమ్మెల్యే మాలకొండయ్యతో కలిసి షేక్ కరీముల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, రైతులకు మరియు వినియోగదారులకు నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్‌లు, వివిధ హోదాల్లోని పార్టీనాయకులు కూటమి పార్టీల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లాజగ్గంపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో వెనకబడ్డ గ్రామాల క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా రివ్యూ చేసి మై టిడిపి యాప్ సర్వర్ పనితీరు, ఫీల్డ్ స్థాయి బాధ్యుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని 72 వేల ఇళ్లను 45 రోజుల్లో పూర్తి స్థాయిలో కవర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే 14 వేల ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, ఉంగరాల రాము, పిల్ల చంటిబాబు, గాజింగం సత్తిబాబు, గెద్దాడ సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

# కీ:శే.వెంకటరాముడు గారి జ్ఞాపకార్థం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం







**నంద్యాల జిల్లా, డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణానికి చెందిన స్వర్గీయ శ్రీ ు. వెంకటరాముడు (జ.ఎ.నా) గారి జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీ ు. మధుసూదన్ గారు మరియు వారి కుటుంబ సభ్యుల సహకారంతో స్ఫూర్తి సభ్యులు సంస్థ ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వందలాది మంది ఆకలి తీర్చారు. అనంతరం వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు, రోడ్ సైడ్ అభాగ్యులకు అన్నదానం చేసి ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సభ్యులు దాతలు మధుసూదన్ గారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో =వీా వైద్యులు మహేష్ గారు, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, మోహన్ రెడ్డి, భాస్కర్, శివయ్య, భాస్కర్ నాయుడు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**మహానంది శ్రీశైలం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నూతన పాలక మండలి చైర్మన్ మౌళీశ్వర రెడ్డి, సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బుడ్డా మహానంది దేవస్థాన ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని కాపాడుతూ, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పని చెయ్యాలని పిలుపు, మహాదేవుని సన్నిధికి వచ్చే ప్రతి భక్తుడికీ సౌకర్యవంతమైన దర్శనం మరియు సేవలు అందించడంలో పాలకమండలి నిరంతరం శ్రమించాలి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

# సచివాలయం టు లోకి టూ టౌన్ పోలీస్ స్టేషన్






**శ్రీశైలం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** సుండి పెంట నందు పై అధికారుల ఆదేశాల మేరకు ఉదయం11.45 గంటలకు సుండిపెంట లోని నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్న శ్రీశైలం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను, కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం 2,బిల్డింగ్ లోనికి జిల్లాఅధికారుల ఉత్తర్వుల మేరకు పోలీస్ శాఖ సిబ్బంది ఇకనుండి విధులు సచివాలయం రెండు నుండే నిర్వహించటం జరుగుతున్నది. అని సున్నిపెంట టు టౌన్ సిఐ గంటా సుబ్బారావు తెలిపారు

# ప్రత్తిపాడులో బీకేఎస్ జిల్లా కమిటీ సమావేశం






**ప్రత్తిపాడు, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మునిసుబు వారి రామాలయంలో సోమవారం ఉదయం భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.ప్రత్తిపాడు మండలంలోని పంట కాలువలను ఉపాధి హామీ కూలీలతో శుభ్రం చేయించాలని,ప్రధానమంత్రి పంటల బీమా పథకం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని తీర్మానించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల నుంచి రైతులకు సరిపడా నీటిని అందించాలని కోరారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు,కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగిలిదేవి సత్తిరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెదిరెడ్ల గంగారావు,మదినే బాబ్జి, వెంకటరమణ,భేరి రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రత్తిపాడుఏపీవోకు వినతిపత్రం అందజేసి మండలంలోని పంట కాలువలను శుభ్రం చేయించాలని కోరారు.

# తల్లిపాలే శిశువుకు తొలి టీకా.. తొలి అమృతం"



**నెల్లూరుజిల్లా కోట మండలం తిన్నెలపూడి , ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్వైజర్ కృష్ణమ్మ ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే శిశువుకు ఉత్తమ ఆహారమని తెలిపారు. తల్లిపాలు శిశువుల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని, తల్లుల్లో కూడా ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. గర్భిణులు, బాలింతలు సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ శిశు సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిపాలపై అపోహలను నమ్మకుండా వైద్యులు, అంగన్‌వాడీ సిబ్బంది సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పి. సుజాత పి. ముత్యాలమ్మ. ఆర్.మాధవి వి. శశి ఏఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు.

# అంతాడ పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) లో 21 ఫిర్యాదులు

ఎంపీడీవో "జీడివి ప్రసాద్ రావు"



**కొయ్యూరు అల్లూరు జిల్లా ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అంతా సచివాలయంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ (గ్రీవెన్స్) లో 21 ఫిర్యాదులు అందాయని మండల అభివృద్ధి అధికారి జీడివి ప్రసాద్ రావు తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఒక్కో ససివాలయంలో నిర్వహించే పిజీఆరెస్ లో భాగంగా అంతాడలో నిర్వహించిన పిజిఆర్ఎస్లో రెవిన్యూ సమస్యలు 8 పంచాయతీరాజ్ 2, ఆర్డబ్ల్యూఎస్ 5, ఐసిడిఎఫ్ 2, ఆరోగ్యశాఖ పై ఒకటి ప్రజలు ఫిర్యాదులు చేశారన్నారు. వాటిని సంబంధిత అధికారులు కు అందజేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొన్నారు

# గోకవరం మండలంలో ఆర్‌డబీ రోడ్లపై ఆక్రమణలు తొలగించాలి

పీజీఆర్ఎస్ ద్వారా అధికారులకు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి వినతి



**గోకవరం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండల పరిధిలోని ఆర్‌డబీ రహదారులను పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, రహదారులపై జరిగిన ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రటరీ నవనాసి విష్ణు సంబంధిత అధికారులకు పీజీఆర్ఎస్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని రంప ఎర్రంపాలెం, తంటికొండ, పెంటపల్లి, మల్లిసాల గ్రామాల మీదుగా వెళ్లే ఆర్‌డబీ రోడ్లపై అనేక చోట్ల ఆక్రమణలు జరిగినట్లు తెలిపారు. కొంతమంది రహదారి స్థలాలను ఆక్రమించి ఇళ్లు, దుకాణాలు నిర్మించడం వల్ల బస్సులు, ఇతర భారీ వాహనాలు, అత్యవసర సేవల వాహనాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రజలు నిత్యం రాకపోకల్లో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఆర్‌డబీ శాఖ అధికారి బీమారావుకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నవనాసి విష్ణు తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు రహదారులను పూర్తి స్థాయిలో సర్వే చేసి, ఆక్రమణలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే తొలగించాలని, ప్రభుత్వం ఈ విషయంపై తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అఖండ భూమి

మంగళవారం 04-08-2026

# రెండేళ్ల కూటమి పాలనలోనే అభివృద్ధి,సంక్షేమం-కొమ్ముల కన్నబాబు

--ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో ఇ గోకవరంలో ఇంటింటికీ ప్రచారం

-- రెండేళ్ల అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన నాయకులు..




**ప్రత్తిపాడు, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రత్తిపాడు మండలం ఇ గోకవరం గ్రామంలో సోమవారం నిర్వహించారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో యూనిట్ ఇంచార్జి చీకట్ల నాని ఆధ్వర్యంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్,క్లస్టర్-4 ఇన్‌చార్జి కొమ్ముల కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలు,మహిళా సాధికారత,యువతకు ఉపాధి అవకాశాలు,పేదల సంక్షేమం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొమ్ముల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనపర్తి నాగేశ్వరరావు,యూనిట్ ఇన్‌చార్జి చీకట్ల నాని,నాయకులు ఒమ్మి కృష్ణ,మదినే స్వామి,అన్నిక అప్పారావు,జంగమయ్య,టి లోవరాజు,జి పోతురాజు,పి రాజుబాబు,టి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డఆర్ కాలనీలో పేకాటపై దాడి

ఐదుగురు అరెస్ట్ -- రూ. 5200 నగదు స్వాధీనం



**గోకవరం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** గోకవరం శివారు దేవీపట్నం ఆర్ ఆర్ కాలనీలో పేకాడుతున్నారన్న సమాచారంతో గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి మెరుపుదాడి చేసి, పెకాడుతున్న 5 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి నుంచి రూ.5,200 నగదును స్వాధీనం చేసుకొన్నట్లు సోమవారం ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. పవన్ కుమార్ మాట్లాడుతూ, పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం అందించి, శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని ఆయన కోరారు.

# వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో డి ఎస్సి లో జరిగిన అక్రమాల పై సిబిఐ ఎంక్వయిరీ మరియు పార్టీ బలోపేతం జరగబోయే నిరసన ర్యాలీలు గురించి కార్యకర్తలకు వివరించిన నాయకులు



**నంద్యాల జిల్లా, డోన్ ప్రతినిధి, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సిబిఐ ఎంక్వయిరీ కావాలని, కారకుడైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి అంశాలపై విద్యార్థి,యువజన విభాగం ఆధ్వర్యంలో చేపట్టబోతున్న రిలే నిరహార దీక్షలు మరియు నియోజకవర్గ స్థాయి ర్యాలీ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు గారు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి గారు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ , పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి ,మెట్టు వెంకటేశ్వర రెడ్డి , మల్లికార్జున రెడ్డి ,తిరుమలేశ్వర రెడ్డి,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# కుంకనూరు గ్రామంలో దళితపేట సమస్యల పరిష్కరించండి



**దేవనకొండ ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కుంకునూరు గ్రామంలో ఎస్సీ కాలనీ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీర శేఖర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు... సోమవారం నాడు మండలంలోని కుంక నూరు గ్రామ సచివాలయం ముందు ఎస్సీ కాలనీ సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం మరియు భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.వీరేంద్రనాయుడు అధ్యక్షతన సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర శేఖర్ ,శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో సి.సి రోడ్లు, డ్రైనేజీ ,తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు అదేవిధంగా పార్కు చాలా అస్తవ్యస్తంగా ఉందని వెంటనే పార్కు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శుభ్రపరచాలని కోరారు దళితుల స్మశాన వాటిక వెళ్లే ప్రధానమైన రహదారి సమస్యను పరిష్కరించాలని రోడ్డుపై మట్టి వేయాలని కోరారు అదేవిధంగా అర్హులైన వారికి ఇల్లు ,ఇళ్ల స్థలాలు ,భూమి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈరప్ప సూర్యచంద్ర గ్రామస్తులు కార్తీక్, రంజిత్, నారాయణ, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమిషనర్ను కలిసిన పట్టణ దుకాణాదారులు, కొత్తగా చేపడుతున్న గుత్తి సర్కిల్ రోడ్డు విస్తరణ వల్ల తం సమస్యలను తెలియజేశారు



**నంద్యాల జిల్లా, డోన్ ప్రతినిధి గణేష్, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** డోన్ పురపాలక సంఘం కార్యాలయంలో అమ్మ హోటల్ వద్ద కొత్తగా ఏర్పాటు చేయనున్న సర్కిల్‌కు సంబంధించి కొండపేట, చిగురుమాన్‌పేట డోన్ పురపాలక సంఘం కార్యాలయంలో ఈరోజు అమ్మ హోటల్ వద్ద కొత్తగా ఏర్పాటు చేయనున్న సర్కిల్‌కు సంబంధించి కొండపేట, చిగురుమాన్‌పేట ప్రజలు, అమ్మ హోటల్ సర్కిల్ దుకాణదారులు మరియు గుత్తి రోడ్డు ఫ్లైఓవర్ ఎండింగ్ ప్రాంతంలోని దుకాణదారులు మునిసిపల్ కమిషనర్ ని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత రోడ్డు వైడెనింగ్ (విస్తరణ) పనుల వల్ల ఎదురయ్యే ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అంశాన్ని సమగ్రంగా పరిశీలించి ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా న్యాయమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వినతిని స్వీకరించి, సంబంధిత అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.యు గుత్తి రోడ్డు ఫ్లైఓవర్ ఎండింగ్ ప్రాంతంలోని దుకాణదారులు మునిసిపల్ కమిషనర్ ని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత రోడ్డు వైడెనింగ్ (విస్తరణ) పనుల వల్ల ఎదురయ్యే ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అంశాన్ని సమగ్రంగా పరిశీలించి ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా న్యాయమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ వినతిని స్వీకరించి, సంబంధిత అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# గింజర్తి ఎంపీపీ పాఠశాలలో ఐదో తరగతి వరకు కొనసాగించాలి

ఎంఈఓ కార్యాలయం ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన

పలక బలపం పట్టాల్సిన చేతులతో ప్లకార్డులు




**కొయ్యూరుఅల్లూరి జిల్లా ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** పలక బలపం పట్టాల్సిన చిట్టి చేతులు బాలల విద్యా హక్కును కాపాడాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన చేపట్టిన సంఘటన కొయ్యూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పాఠశాలల విలీనం పేరుతో గ్రామంలోని పాఠశాలల నుండి కొన్ని తరగతులు వేరే గ్రామంలోని పాఠశాలలకు తరలించడంతో రోజు కిలోమీటర్లు కాలినడకన వెళ్లలేక తల్లిదండ్రులతో పాటు చిన్నారులు గ్రామస్తులు ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన బాట పట్టారు. కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ గింజర్తి ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5 వరకు విద్యార్థులు చదువులు కొనసాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రమైన కొయ్యూరు ఎంఈఓ కార్యాలయం ఎదుట సోమవారం టెంట్ వేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ గ్రామంలో గతంలో ఒకటి నుండి 5వ తరగతి వరకు తరగతులు జరిగేవని కానీ 3,4,5, తరగతులను తొలగించడంతో తమ పిల్లలు చదువులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతానికి చిన్న పిల్లల్ని పంపించలేక పోవడంతో తమ పిల్లలు భవిష్యత్తు చదువు విషయంలో అంధకారంలో ఉందని ఆవేదన చెందారు. గత ఏడాది ఇదే సమస్య పరిష్కారమై జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని వాపోయారు. అధికారుల హామీలు నెరవేరకపోవడంతో బడికి దూరం అవుతున్న చిన్నారులతో విద్యా హక్కు సాధనకై ఆందోళన బాట పట్టామన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి గింజర్తి ఎంపీపీ పాఠశాలలో 5వ తరగతి వరకు యధావిధిగా క్లాసులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని లేకుంటే సమస్య పరిష్కరించే వరకు నిరసన దీక్ష చేపడతామని తల్లిదండ్రులు విద్యార్థులు హెచ్చరించారు.

**శాంతియుతంగా నిరసన చేపట్టాలి. మంప ఎస్ఐ "సిదరి శ్రీనివాస్"**

గింజర్తి విద్యార్థుల కోసం ఎంఈఓ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన సందర్భంగా తల్లిదండ్రులతో మంప ఎస్సై సిదరి శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన చేపట్టాలి తప్ప ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దని సూచించారు. అల్లర్లు ఘర్షణలకు దిగినట్లయితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ విద్యార్థులు తల్లిదండ్రులకు హెచ్చరించారు.

# ఏలేశ్వరంలో రెండేళ్ల పాలనపై ప్రచారం చేపట్టిన కూటమి పార్టీ శ్రేణులు

--ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం.

--రెండేళ్ల అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన నాయకులు.





**ఏలేశ్వరం, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఏలేశ్వరం మున్సిపాలిటీ లో నిర్వహించారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో టీడీపీ పట్టణ నాయకులు యూనిట్ ఇంచార్జి బొదిరెడ్డి గోపి,పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి,కూటమి పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలు,మహిళా సాధికారత,యువతకు ఉపాధి అవకాశాలు,పేదల సంక్షేమం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా పట్టణ ప్రజలు కుల సమస్యలను తెలిపారని వాటిని వెంటనే పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చామన్నారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గట్టెం వెంకటరమణ,దొంతంశెట్టి శైలజ,జనసేన నాయకులు పలివెల వెంకటేష్,మాజీ కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,పెంద్ర శ్రీను,కోణాల వెంకట రమణ,నాయకులు సామంతుల గోపి,కరోతు గాంధీ,శంఖాని బాబ్జి, పతివాడ అఖిలేష్,సిడగం బాలు ,కరణం నాగార్జున, పలువురు కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# దోర్నాల పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాండ్ల వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి

**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పర్సనల్ పిఏ కోటి మరియు దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు పార్థివదేహానికి నివాళులర్పించారు పార్టీకి మాండ్ల వెంకటేశ్వర్లు అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొని నివాళులర్పించారు.

# విద్యార్థులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీ




**ఏలేశ్వరం, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దనాపల్లి, యర్రవరం, సిరిపురం, లింగంపర్తి, పేరవరం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కిట్లు,పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు కిట్లను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి,ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంఈవోలు అబ్బాయి,వరలక్ష్మి,వైస్ ఎంపీపీ సాదే లోవరాజు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,నాయకులు బస్వా మహాలక్ష్మి ప్రసాద్,మైరాల కనకారావు,బుద్ధ ఈశ్వరరావు,సుంకర సత్యనారాయణ,జిగటాపు సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,అవసరాల సూర్యప్రకాశరావు,కొప్పుల బాబ్జి,గంగిరెడ్ల మణికంఠ,పెంటకోట శ్రీధర్, పీతల నూకరాజు,సంగన ప్రబోజీ,బచ్చల నాగశివ,వణుం మంగ,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాల పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాండ్ల వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి



**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పర్సనల్ పిఏ కోటి మరియు దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి నాయకులు పార్థివదేహానికి నివాళులర్పించారు పార్టీకి మాండ్ల వెంకటేశ్వర్లు అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొని నివాళులర్పించారు.

# తల్లి పాలు శిశువుకు తొలి రక్షణ కవచం



**పుల్లల చెరువు ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలోనీ అంగన్వాడి 1,3 కేంద్రాల్లో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్త సుజాత,మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ నవజాత శిశువుకు తల్లి పాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని అన్నారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లి పాలు పట్టించడం ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు.తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లి పాలు మాత్రమే అందించాలని, నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని సూచించారు.తల్లి పాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, రోగనిరోధక శక్తి పెంపొందించడంలో తల్లి పాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.తల్లి పాల వల్ల శిశువుకు మాత్రమే కాకుండా తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతి తల్లి ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు.అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. గర్భిణీలు, బాలింతల సందేహాలను నివృత్తి చేసి, శిశు ఆరోగ్య పరిరక్షణలో తల్లి పాల పాత్రను వివరించారు. అనంతరం తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ప్రతిజ్ఞ చేయించి, గ్రామ ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# జెడి వస్త్రా ఫ్యాషన్ డిజైనర్ షాపును ప్రారంభించిన టిపిసిసి ప్రధాన గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని జన్మభూమి రోడ్డు, విద్యానగర్ కాలనీ అర్షిడ్స్ స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్రాల షాపును సోమవారం గడ్డం ఇందుప్రియ, చంద్రశేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. నూతన వ్యాపార సంస్థలను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. వ్యాపారం అభివృద్ధి చెందాలని, ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. పోటీ పడుతున్న ఈ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని కొత్త డిజైన్లలో నాణ్యత తో కూడిన వస్త్రాలను కస్టమర్లకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఎందుకు ప్రియా, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్, నిమ్మ విజయకుమార్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, రంగా రమేష్ గౌడ్, సలీం, చింతల రవీందర్ గౌడ్, శ్రీధర్, సేవాదళ్ యూత్ అధ్యక్షుడు నర్సన్న మహేష్, యూత్ నాయకులు బండారి శ్రీకాంత్, శశి, రాహుల్, ఆకాష్, రమేష్ లు ఉన్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టి యు సౌత్ క్యాంపస్ లైబ్రరీకి పోటీ పరీక్షల పుస్తకాలను అందజేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో గల యూనివర్సిటీ లైబ్రరీకి పిజి విద్యార్థులు తదుపరి ఉన్నత చదువుల కోసం,ఉద్యోగం కోసం ఆ అసరమైన (యు జి సి, ఎన్ ఈ టి, సి ఎస్ ఆర్ ఎన్ ఈ టి) పరీక్షల ఉత్తీర్ణతకు ఉపయోగపడే పోటీ పరీక్షల పుస్తకాలను అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి అందజేశారు. ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ చేతులమీదుగా లైబ్రరీ అధికారి శ్రీకాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ. నెట్,సెట్ కోసం చదివే విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు అందివ్వడం గొప్ప విషయమని అన్నారు. డా.రమాదేవి విద్యార్థుల ప్రయోజనం కోసం తన సొంత జీతంలో నుంచి తీసి పుస్తకాలు కొని ఇవ్వడం చాలా అభినందించ తగ్గ విషయం అన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకొని పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని కోరారు. డా.రమాదేవి మాట్లాడుతూ కొత్త సిలబస్ కు అనుగుణంగా పుస్తకాలను విద్యార్థులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఈ పుస్తకాలు కొనాలంటే విద్యార్థులకు ఆర్థిక భారం అవుతుంది కాబట్టి వాటిని లైబ్రరీ లో అందుబాటులో ఉంచాలని అనుకున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు వాడుకొని మరింత జ్ఞానాన్ని పెంచుకోవాలని,తద్వారా పోటీ పరీక్షల లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.పుస్తకాల ఏర్పాటులో సహకరించిన డా.సంతోష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ డా.సునీత,డా.అంజయ్య, ఏపీ ఆర్వో డా. సరిత పిట్ల,డా.ఎస్.నారాయణ,డా.నర్సయ్య,శ్రీకాంత్ గౌడ్,కిషన్,డా.వెంకట రెడ్డి,డా. అఫ్రీన్,డా.కనకయ్య,శ్రీనివాస్,డా.పోతన్న,డా.విజయ్ ,లైబ్రేరియన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో స్వీకరించే ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 80 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 04-08-2026

# బెల్లంపల్లి సింగరేణి దుకాణ సముదాయాలు బెల్లంపల్లి మునిసిపాలిటీకి అప్పగించలని కలెక్టర్ కు వినతి





**బెల్లంపల్లి ఆగస్టు 03(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత 100 సంవత్సరాల నాడు ప్రభుత్వం నుండి లీజుకు తీసుకున్న భూములు 2016-17 లో సింగరేణి యాజమాన్యం లీజ్ భూములను ప్రభుత్వానికి,(సీ సీ ఎల్ ఏ)కు అప్పగించిందన్నారు.అప్పగించిన వాటిలో సింగరేణి గృహాలు,ఖాళీ స్థలాలుకూడా ఉన్నాయి,సింగరేణి గృహాలు ఎవరు ఉంటే వారికి 76 జీవో ప్రకారం రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు.76,జీవోను అర్ధాంతరంగా నిలిపివేశారు.ఇంకా రిజిస్ట్రేషన్ చేయవలసిన గృహాలు మిగిలే ఉన్నాయి.కానీ ముఖ్యమైన విషయం ఏమిటంటే,100 సంవత్సరాల నాడు సింగరేణి యాజమాన్యం దుకాణ సముదాయాలు దాదాపు 160కి పైగా నిర్మించారు.నామమాత్రపు కిరాయితో వ్యాపారస్తులకు ఇచ్చారు.పట్టణ అభివృద్ధి వ్యాపార అభివృద్ధి కాలక్రమేనా డిమాండ్ పెరిగి ఒకరి నుండి ఒకరికి వేలు లక్షలు ఈరోజు కోట్ల రూపాయలకు ఆ దుకాణ సముదాయాలకు ప్రాముఖ్యత పెరిగింది.వీటిని బెల్లంపల్లి మున్సిపాలిటీకి అప్పగించాలి. అప్పగించడానికి ప్రయత్నిస్తున్నట్టుగా రెవెన్యూ వారు మున్సిపాలిటీ వారికి అప్పగిస్తున్నట్టుగా వార్తలు వచ్చాయి కానీ వాస్తవాలు బయటికి రాని బ్రహ్మ పదార్ధంగా ఈ దుకాణ సముదాయాల విషయం మరుగుననే ఉంటున్నది. బెల్లంపల్లి మున్సిపాలిటీకి నిధులు లేక అరకొర నిధులతో అభివృద్ధి చెందక వెనుకబడి ఉన్నది.ఈ దుకాణ సముదాయాలను బెల్లంపల్లి మున్సిపాలిటీ అపగించడం ద్వారా ఆదాయం పెరగడమే కాకుండా. అభివృద్ధి పనులకు తోడ్పడినట్లుగా ఉంటుంది. ఇంతే కాకుండా ప్రభుత్వం రెవెన్యూ డిపార్ట్మెంట్ అప్పగించిన ఖాళీ స్థలాలు ఇప్పటికే పూర్తిస్థాయిలో కబ్జాలు జరిగాయి జరుగుతున్నాయి, వీటిపై అనేక ప్రజా సంఘాలు కలెక్టర్ స్థాయి నుండి మొదలుకొని ఆర్డిఓ తాసిల్దార్ మున్సిపాలిటీ వారికి ఎన్నిసర్లు ఫిర్యాదు చేసిన ఎవరు అధికారంలో ఉంటే వారి రాజకీయ జోక్యంతో కలెక్టర్ ఆర్డిఓ తాసిల్దార్, ఇలాంటి అధికారులు సైతం చూసి చూడనట్టుగా కళ్ళు లేని కబోదులుగా నటిస్తున్నారు.ఇది నేడు నడుస్తున్న బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి రెవెన్యూ కు మున్సిపాలిటీకి అప్పగించిన భూముల చరిత్ర ఇకనైనా సింగరేణి దుకాణ సముదాయాలు అన్నీ కూడా సత్వరమే యుద్ధ ప్రాతిపాదికన బెల్లంపల్లి మున్సిపాలిటీకి వేషరతుగా అప్పగించాలని ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షాన ప్రజా సంఘాలు బెల్లంపల్లి పట్టణ ప్రజల సహకారంతో ప్రభుత్వము సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీ.మణి రాంసింగ్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి,పట్టణ ఉపబుల్లు బుల్లు మల్లయ్య,గజ్జె దుర్గయ్య, కళ్ళు గీత కార్మిక సంఘం నాయకుడు రామగోని గంగాధర్ గౌడ్, జలగంభాల వార్డ్ అధ్యక్షులు నిత్య కోళ్ల పుల్లయ్య, టీ డీ పీ పట్టణ యువజన నాయకుడు ఎస్.కే అస్గర్, రామటెంకి హరిబాబు,బెల్లంపల్లి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు...

# క్రెడిట్ చోరీ అనే వింత జబ్బుతో జగన్ బాధపడుతున్నాడు' : ప్రత్తిపాటి

ఇతరుల మంచి, గొప్పతనాన్ని తనదిగా చెప్పుకుంటూ, రెండేళ్లుగా ప్రజల్ని మోసగిస్తున్నాననే భ్రమల్లో తనను తాను మోసం చేసుకుంటున్నాడు.

అవినీతి మీడియా, అసత్యాల సోషల్ మీడియా ద్వారా జగనే రెండేళ్లుగా ప్రభుత్వ విజయాల్ని తనవిగా చెప్పుకుంటున్నాడు

భోగాపురం ఎయిర్ పోర్ట్ శంకుస్థాపన..నిర్మాణం..ప్రారంభోత్సవం అంతా చంద్రబాబు గొప్పతనమే

ఇప్పటికైనా జగన్ క్రెడిట్ చోరీ ఆలోచల్ని మానుకొని.. చంద్రబాబు కష్టాన్ని, ప్రజల నమ్మకాన్ని గౌరవిస్తే మంచిది.

చిలకలూరిపేట రైతు బజార్లో ప్రభుత్వ సబ్సిడీ బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి







**చిలకలూరిపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఎల్ నినో ప్రభావంతో బియ్యం ధరలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని, బియ్యం సహా, ఇతర నిత్యావసరాల పెరుగుదల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.సోమవారం ఆయన చిలకలూరిపేట రైతు బజార్ లో ప్రభుత్వం-రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సబ్సిడీ బియ్యం విక్రయకేంద్రాన్ని ప్రారంభించారు. తెల్లరేషన్ కార్డుదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

**అవినీతి సంపాదన.. అసత్యాల మీడియాను అడ్డుపెట్టుకొని జగనే ప్రభుత్వ విజయాల్ని క్రెడిట్ చోరీ చేస్తున్నాడు**

మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఈ మధ్య క్రెడిట్ చోరీ అనే వింతజబ్బుతో బాధపడుతున్నారని, ఇతరుల మంచి, గొప్పతనాన్ని తనవిగా చెప్పుకోవడం ఆ జబ్బు ప్రధాన లక్షణమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా ప్రధాని చేతుల మీదుగా ప్రారంభమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఖ్యాతి మొత్తం తనదేనని జగన్ నిస్సిగ్గుగా చెప్పుకుంటూ, అసలై న క్రెడిట్ చోరీ జగనే చేస్తున్నాడన్నారు. చేతిలోని అవినీతి సంపాదనతో అనుకూల మీడియా, అసత్యాల సోషల్ మీడియాలో ప్రభుత్వ విజయాలను తనవిగా దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని ప్రత్తిపాటి మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయం విషయంలో తానున్నప్పుడే అన్నీ చేశానని, కోర్టుకేసుల్ని తొలగించానని జగన్ చెప్పడం.. పచ్చి అబద్ధమన్నారు. రెండేళ్లుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు రాష్ట్రం కోసం పడుతున్న కష్టాన్ని, మోదీ అందిస్తున్న సహకారాన్ని ప్రజలు గమనిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ వైఫల్యాల్ని బీజేపీ ఎత్తిచూపుతున్నా..... వైసీపీ నేతలు సిగ్గులేకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. జగన్.. వైసీపీనేతలు ఇప్పటికైనా పరుల కష్టాన్ని తమదిగా చెప్పుకోవడం మానుకోవాలని ప్రత్తిపాటి హితవుపలికారు. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో రాకెట్ స్పీడ్ లో దూసుకెళ్తున్న రాష్ట్రాన్ని చూసి మోదీ గర్విస్తుంటే.. జగన్, వైసీపీనేతలు అసూయ చెందడం సిగ్గుపడాల్సిన అంశమని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.

**బియ్యం ధరలపై ఆందోళన చెందాల్సిన పనిలేదు..**

ఎల్ నినో దృష్ట్యా వరిసాగు మందగించిన నేపథ్యంలో బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుతాయన్న ఆందోళన అవసరం లేదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని ప్రత్తిపాటి చెప్పారు. మార్కెట్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, బియ్యంతో పాటు, ఇతర నిత్యావసరాల ధరలు పెంపుదలపై ప్రత్యేక నిఘా పెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోలో జిల్లా నాయకులకు అరుదైన గౌరవం!



**మాచవరం ఆగస్టు 3 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో ఘనంగా నిర్వహించిన ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో వేదికగా పిడుగురాళ్ల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, 'శ్రీవిజయలక్ష్మి స్టూడియో' అధినేత వేల్పూరి సైదాచారి విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. ?ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ ఢ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా ఆయన ఈ ఎక్స్‌పో ప్రత్యేక జ్ఞాపికను అందుకోవడం పట్ల స్థానిక ఫోటోగ్రాఫర్ల సంఘం హర్షం వ్యక్తం చేశారు.

**విశేష శ్రమకు దక్కిన గుర్తింపు!**

పిడుగురాళ్ల పరిధిలోని ఫోటోగ్రఫీ రంగానికి, అసోసియేషన్ బలోపేతానికి సైదాచారి గారు అందిస్తున్న సేవలకు గాను ఈ గౌరవం దక్కింది. వృత్తి పట్ల ఉన్న అంకితభావం, పల్నాడు జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన ఈవేదికగా మరోసారి ప్రశంసించబడ్డాయి.?"ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న నూతన మార్పులను ఆస్వాదిస్తూ, తోటి ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేయడమే నా ధ్యేయం. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది అని వేల్పూరి సైదాచారి తెలిపారు ఈ సందర్భంగా పిడుగురాళ్ల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తోటి వీడియోగ్రాఫర్లు, మిత్రులు 'శ్రీ విజయలక్ష్మి స్టూడియో' అధినేత సైదాచారి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి వేదికపై పల్నాడు జిల్లా పేరును నిలబెట్టినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి ఎండి ఖాసిం





**మాచవరం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎండి ఖాసిం పిడుగురాళ్ల మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల ఎస్టీ కాలనీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలోని అందరు విద్యార్థులు ఏకరూప దుస్తులు, షూస్ తో సమయపాలన పాటిస్తూ హాజరు కావడం పట్ల విద్యార్థులను అభినందించారు పాఠశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి ప్రసాద్ రావు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాల మంచి వాతావరణం లో, మంచి మంచి సూక్తులతో, వరండా బయట కూడా మంచి బొమ్మలతో ఏర్పాటు చేయడంతో పాటు, పాఠశాలలో చక్కగా మొక్కలు నాటడం, విద్యార్థులను మంచి క్రమశిక్షణలో పెట్టడం, దాతల సహకారంతో చక్కటి గేటుఏర్పాటు చేయడం , ప్రధానోపాధ్యాయులు సైతం పూర్తిగా తరగతులు బోధించడం పాఠశాల అభివృద్ధికి ప్రధాన కారణమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుని ప్రత్యేకంగా అభినందించారు పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం పరిశీలించి, 100% విద్యార్థులు మధ్యాహ్నబడి భోజనం చేయటం పట్ల వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మానుకొండవారిపాలెం పొలాల్లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఏడుగురు అరెస్ట్




**చిలకలూరిపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండలం మానుకొండవారిపాలెం గ్రామ శివారులోని పొలాల్లో కోత ముక్క (పేకాట) ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి రూ.24,200 నగదు, నాలుగు మోటార్‌సైకిళ్లు, ఏడు సెల్‌ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, చిలకలూరిపేట మండల పరిధిలో కోడిపందాలు, పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని సూచించారు

## మొర్జంపాడు గ్రామంలో సిమెంట్ రోడ్డు వేశారు సైడ్ కాలవలు మరిచిపోయాను

కలెక్టర్ కార్యాలయంలో ప్రజావేదికలో ఫిర్యాదు



**మాచవరం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారు కానీ సైడ్ కాలవలు నిర్మాణం చేపట్టలేదని మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన సిపిఐ గురజాల నియోజకవర్గ రైతు విభాగం కార్యదర్శి కందిమల్ల సైదారావు అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ తో పాటు డిఎల్పిఓ గబ్బురు నాయక్ 2 వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదారావు మాట్లాడుతూ మొర్జంపాడు గ్రామంలో సైడ్ కాలవలు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల చెత్తాచెదారాలు రోడ్లపై నిల్వ ఉండి దుర్గంధ్ర విడుదలతున్నాయని తద్వారా దోమలు వ్యాప్తి చెంది మలేరియా డెంగు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి వెంటనే మొర్జంపాడు గ్రామంలో సిమెంట్ రోడ్లకు సైడ్ కాలవలు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నామన్నారు గతంలో పంచాయతీ అధికారులకు తెలియజేశామని అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నోసార్లు ఎంపీడీవో గారిని కలవడానికి వెళ్తే ఆయన అందుబాటులో లేకపోవడంతో సూపర్నెంట్కు వినతి పత్రం అందజేశామన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో సిమెంట్ రోడ్లకు కాలువలు నిర్మాణం చేపట్టాలని సైదారావు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు మహిళా విభాగం కార్యదర్శి కే అంజలి పాల్గొన్నారు

## చెరువులో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్



**మాచవరం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు ఎర్ర చెరువు నీటి సాంద్రత తగ్గిపోవడంతో కొద్దిరోజులుగా చెరువు లో ఉన్న నీళ్లు వాసన వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపించడంతో వెంటనే స్పందించిన మాచవరం డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ సంబంధిత పంచాయతీ సిబ్బంది చేత బ్లీచింగ్ పౌడర్ సున్నం కలిపి చెరువులో ఫాగింగ్ నిర్వహించారు. ఈ చెరువులో నీళ్లు అవసరానికి ఇక వాడుకోవచ్చునని ఎటువంటి హానికరం చేయమన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు పంచాయతీ మరియు ఎంపీడీవో కార్యాలయం సిబ్బందికి వెంటనే స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి గ్రామ సమస్యల పట్ల వినతిపత్రం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని రాజంపేట, తడమడ్ల, ఈసాయిపేట్ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో డ్రైనేజీ, రోడ్లు, వాటర్, సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, ఇతర ప్రజా సమస్యలను వివరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజంపేట, తడమడ్ల, ఈసాయిపేట్ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు తమకు ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, అలాంటి అభివృద్ధి తమ గ్రామాల్లో కూడా జరగాలని ఆకాంక్షించారు. ప్రజల అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## షబ్బీర్‌అలీని కలిసిన పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామానికి చెందిన పలు సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో భిక్కనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వామి, శ్రీనివాస్, రవి, అనిల్, గణేష్, తతిదారులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ

పల్నాడు జిల్లాలో నిర్వహించిన 'క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్'పై సమగ్ర నివేదిక అందజేత




**చిలకలూరిపేట ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని వారి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లా, నరసరావుపేట కేంద్రంగా జూలై 17న నిర్వహించిన 'క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్' ద్వారా సాధించిన ప్రగతిని వివరిస్తూ రూపొందించిన 'పల్నాడు: ఎ క్రానికల్ ఆఫ్ ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్' సమగ్ర నివేదికను ప్రధానికి అందజేశారు.ఈ భేటీలో.. జిల్లాలో 'క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్' ద్వారా సాధించిన ప్రగతి, ఆర్థికాభివృద్ధి వివరాలను ఎంపీ ప్రధానికి వివరించారు. మొత్తం 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. వీరిలో దాపు 70,000 మందికి పైగా లబ్ధిదారులకు మొదటిసారి రుణాలు అందించినట్లు వివరించారు. అలాగే, వ్యవసాయ రంగంలో 83,365 మంది రైతులకు రూ. 2,286 కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వేలాది మంది మహిళలు, ఎంఎస్ఎంఈ లు, యువత, చేతివృత్తుల వారు మరియు స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాలు మరియు ఉద్యోగ కల్పన రంగాలలో పల్నాడు జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నిలుపుతామని ఎంపీ , ప్రధాని మోదీ కి తెలిపారు.గ్రామీణ స్థాయిలో ఆర్థిక వృద్ధిని పెంచేందుకు, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు పల్నాడు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. గ్రామీణ సాధికారత, 'వికసిత్ భారత్' దిశగా అడుగులు వేయడానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా మోదీ హామీ ఇచ్చారని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు

## కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఢ టిడిపి శింగనమల నియోజకవర్గ పరిశీలకులు)



**(శింగనమల నియోజకవర్గం) ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు శింగనమల నియోజకవర్గం, నార్పల్ మండలం, దుర్గం గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా హాజరైన శింగనమల నియోజకవర్గ పరిశీలకులు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు,సీనియర్ టిడిపి నాయకులు నరసా నాయుడు గారు. ఈ సందర్భంగా ూూూాాూ-జూ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు వస్తున్నాయని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొకటి గా దాదాపు నేరవేస్తుందని, కూటమి ప్రభుత్వం పై ప్రజలలో మరింత విశ్వాసం పెంచిందని అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, ఇంట్లో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద రూ.15000/- , ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏటా రూ. 20,000/- ఇలా ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని. అంతేకాకుండా భవిష్యత్తులో అనేక అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచవరం మండలంలో కురుస్తున్న వర్షం



**మాచవరం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** తుఫాను ప్రభావంతో మాచవరం మండలంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి గత వారం రోజులుగా ఎలినోవా ప్రభావంతో తీవ్ర ఎండల నేపథ్యంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. ఈ వర్షం ఇటీవల పంటలు వేసిన రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు అలాగే ఎండల్ నుండి ప్రజలకు ఉపశమనం కూడా లభిస్తుందన్నారు రెండు రోజులు పాటు వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

## మహానంది మండలంలో సంక్షేమాలపై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బుడ్డా







**మహానంది,శ్రీశైలం ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మహానంది గ్రామం ఎరుకల కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం. రెండేళ్ల పాలన - అభివృద్ధి, సంక్షేమం పై ఇంటింటి ప్రచారం నిర్వహించిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ.పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి .

# జన్మించిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టకరం...!

**మండలంలోతల్లిపాల వారోత్సవాలు**

**ఐసిడిఎస్ సిడిపిఓ "దేవమణి"**



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టకరమని జీరో నుండి రెండు సంవత్సరాల వరకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి దేవమణి అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ దేవమని మాట్లాడుతూ... తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి ఆగస్టు 7 వరకు ప్రపంచవ్యాప్తంగాజరుగుతాయి అని ఆమె తెలిపారు. సోమవారం మండలంలో అంతాడ, బంగారం పేట, రాజేంద్రపాలెం, సురేంద్ర పాలెం అంగన్వాడీ కేంద్రాలు లో సిడిపిఓ దేవమణి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్నినిర్వహించారు. అనంతరం గర్భిణీలు బాలింతలతో సిడిపిఓ మాట్లాడుతూ... ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం మరియు ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా ప్రోత్సహించడం.తల్లిపాల ప్రాముఖ్యత పుట్టిన మొదటి గంటలోపే శిశువుకు తల్లిపాలు ప్రారంభించాలి. మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. నీరు, తేనె లేదా ఇతర ఆహారం అవసరం లేదు. 6 నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి, 2 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలి. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందిస్తాయి అని వ్యాధి నిరోధక శక్తిని పెంచి, విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయి. తల్లి--బిడ్డ మధ్య ప్రేమ, అనుబంధాన్ని బలోపేతం చేస్తాయి. తల్లి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి అని ఆమె తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

# ముష్టికుంట్ల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం - సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు



**బోనకల్ ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు ముష్టికుంట్ల గ్రామ పంచాయతీ ఆఫీసులో గ్రామసభలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటలు తవ్వాలని వాటికి సంబంధించిన వి బి జి రామ్ నుండి ప్రభుత్వం నిధులు ప్రతి ఒక్కరికి అకౌంట్లో బదిలీ చేస్తుందని, శిధిల అవస్థలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని మన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కోరడమైనదని, అతి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని,గ్రామంలో దోమల నివారణ చర్యల గురించి సర్పంచ్ మాట్లాడడం జరిగింది. డ్వాక్రా గ్రూపులు సమావేశం కావడానికి వివో బిల్డింగ్ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని,గ్రామంలో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ నేను ఒక నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తున్నానని, ముష్టికుంట్ల అభివృద్ధియే నా లక్ష్యం అని గౌరవ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వర రావు మాట్లాడడం జరిగింది.

# ఇసుక మేటలు తొలగింపు



**బెల్లంపల్లి ఆగస్టు,03(అఖండ భూమి న్యూస్):** ఇటీవల కురిసిన వర్షాలతో బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ కి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన ఇసుక మేటలు,పేరుకుపోయిన మట్టిని జేసీబీ సహాయంతో తొలగించి చదును చేయించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు అలాగే కౌన్సిలర్ లు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ...ఇది ప్రధాన రహదారి కావడంవల్ల ఆ రహదారిపై ఏర్పడిన ఇసుక మేటలు,పేరుకుపోయిన మట్టి వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా తొలగించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు చింతల వసంత,బేతి శ్రావణ్, నాయకులు నీలి కృష్ణ,పీక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...

# ఆర్మీ జవాన్ కు ఘన స్వాగతం





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు దోర్నాల మండలం జమ్మి దోర్నాల గ్రామములో జన్మించి ఇండియా బోర్డర్ లో మిలిటరీ ఉద్యోగం చేసి ఈ మధ్యకాలం లో తమ విధులనుంచి రిటైర్డ్ అయ్యి తన స్వగ్రాము జమ్మి దోర్నాల కు తిరిగి వచ్చిన దుగ్గెంపూడి మల్లికార్జున ని మాజీ సర్పంచ్ కొంగరి వెంకటరామయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు అందరూ వచ్చి కేజీ రోడ్ గ్రామ స్టేజి వద్ద నుండి గ్రామంలోనికి భారీ ఎత్తుగా తరలివచ్చి న గ్రామస్తులు పూలమాలతో శాలువులతో బ్యాండ్ మ్యాలల తో ఘనంగా స్వాగతం పలికి గ్రామంలోనికి ఊరేగించుకుంటూ తీసుకెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో బోయపాటి ఆవులయ్య, నుసులపల్లి శివ, వడ్డేల్లి నాగ వెంకటేశ్వర్లు, కొంగరి వెంకటస్వామి, బత్తినేని రామకృష్ణ, చాట్ల గంగయ్య, పులుకూరి రాజేష్, చాట్ల గాలయ్య తదితర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# దోర్నాలలో వైసీపీ నేత మాండ్ల వెంకటేశ్వర్లు కు నివాళి





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల పట్టణానికి చెందిన "ూ= కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాండ్ల వెంకటేశ్వర్లు ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వ్యక్తిగత సహాయకుడు కోటి, దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా రమణారెడ్డి మరియు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు "ూ= పార్టీకి అందించిన సేవలను స్మరించుకున్న నాయకులు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు వల్లభనేని పవన్,అల్లు రాంభూపాల్ రెడ్డి,దూదేకుల రసూల్, వెన్నా వెంకటేశ్వరెడ్డి,గుండారెడ్డి రమణారెడ్డి, లాలునాయక్, మాడుగుల వెంకటేశ్వరెడ్డి, షేక్ రహీమ్, వడ్లమూడి రమణయ్య, యక్కంటి సుబ్బారెడ్డి, షేక్ ముజీబ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.,ఈ సందర్భంగా మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.

# ప్రజల మనిషి, పోరాట యోధునికి సెలవు

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దోర్నాల మండల సీనియర్**

**నాయకులు మాండ్ల వెంకటేశ్వర్లు**

**దోర్నాల ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాండ్ల వెంకటేశ్వర్లు ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో గుండెపోటు రావడం వలన తనువు చాలించడం జరిగింది. మాండ్ల వెంకటేశ్వర్లు గారి మరణ వార్త విని ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రము లోని అనేక ప్రాంతాల నుంచి ఆత్మీయులు, శ్రేయోభిలాషులు మరియు మాండ్ల వెంకటేశ్వర్లు ని అభిమానించే ప్రజలు దోర్నాల సుందరయ్య కాలనీకి మాండ్ల వెంకటేశ్వర్లు గారి యొక్క పార్థివదేహమును చూచుట కొరకు రావడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల మండలంలోని ఆత్మీయులు, ఆయా పార్టీల నాయకులు మరియు సుందరయ్య కాలనీలోని ప్రజలందరూ మాండ్ల వెంకటేశ్వర్లు గత 30 సంవత్సరాల నుంచి సుందరయ్య కాలనీలో ఉన్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరించిన వ్యక్తిగా మరియు ప్రజలందరితో ప్రేమ, ఐక్యతతో కలిసి మెలిసి తిరిగినటువంటి మంచి మనిషిగా ప్రజలందరి మనిషిగా జ్ఞాపకము తెచ్చుకొని కన్నీరు కార్చడం జరిగింది. దోర్నాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ శ్రీ గంటా వెంకట రమణారెడ్డి గారు, గౌరవనీయులు ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ వ్యక్తిగత సహాయకుడు కోటి మరియు దోర్నాల మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల ముఖ్య నేతలు మాండ్ల వెంకటేశ్వర్లు గారి పార్థివ దేహమును దర్శించి పూలమాలలు వేసి కుటుంబాన్ని ధైర్యపరచడం జరిగింది. మాండ్ల వెంకటేశ్వర్లు గారు వైయస్సార్సీపి పార్టీకి ఎంతో నమ్మకమైనటువంటి కార్యకర్తగా మరియు మండల నాయకునిగా తన విధులు సక్రమంగా నిర్వహించారని తెలియజేస్తూ కుటుంబమును అన్ని విధాలుగా రానున్న దినాల్లో ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది.కీర్తిశేషులు మాండ్ల వెంకటేశ్వర్లు గారి పార్థివదేహమును ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏపీపీఎఫ్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ బి. యన్ అగస్టిన్ గారు, దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్ మరియు ఆర్.సి.యం ఫాదర్ రెవరెండ్ అమృత రావు కలిసి భూస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది. కీర్తిశేషులు మాండ్ల వెంకటేశ్వర్ల గారి అంతిమ యాత్ర లో అల్లుండ్లు మరియు రక్తసంబంధీకులు శ్రేయోభిలాషులు దోర్నాల మండల పాస్టర్ అసోసియేషన్ లోని కమిటీ పెద్దలు, ఆర్.సి.ఎం చర్చ్ సంఘ పెద్దలు, క్రైస్ట్ చర్చ్ సంఘ పెద్దలు, సుందరయ్య కాలనీ లోని చర్చ్ ఆఫ్ ప్రేయర్ సంఘ విశ్వాసులు, సుందరయ్య కాలనీ పెద్దలు మరియు వందలాదిగా ప్రజలందరూ అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది.




# ఘనంగా ముదునూరి మురళీ కృష్ణంరాజు జన్మదిన వేడుకలు

**ధర్మవరంలో గజమాలలు,శాలువాలతో ఘన సత్కారం**

**భారీగా హాజరైన నియోజకవర్గ నాయకులు,ప్రజాప్రతినిధులు..**





**ప్రత్తిపాడు, ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముదునూరి మురళీ కృష్ణంరాజు నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు,ఎంపీటీసీలు,తాజా మాజీ సర్పంచులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.గజమాలలు,శాలువాలతో ముదునూరి మురళీ కృష్ణంరాజును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గొల్ల కాంతి సుధాకర్,అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్,వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు,అన్నవరం ఎంపీటీసీ కొండే సతీష్,ప్రత్తిపాడు ఎంపీటీసీ సింద్రిపు భాస్కర్‌రావు,ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి,ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షుడు కిల్లాడి బాబ్జి,ఒమ్మంగి వైఎస్సార్‌సీపీ నాయకుడు గంటా గంగబాబు,గజ్జెనపూడి ఎంపీటీసీ మొల్లి వీరబాబు,పోతులూరి మాజీ సర్పంచ్ బొండు రాంబాబు,వైఎస్సార్‌సీపీ నాయకులు శెట్టి సత్తిబాబు, చెక్కపల్లి నాగేశ్వరరావు,బాబ్జి, జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ,మచ్చర్ల దాసు,దొడ్డిపట్ల కృష్ణ,దాడి పుత్తయ్య,కోన బాబ్జి,గొనగాని రామకృష్ణ,దాడి శ్రీను,కేసరపు శ్రీను,నల్ల వెంకటేష్,యాళ్ల ఏసు,జువ్వల మునలయ్య, కాపరపు బుజ్జి,బుర్రా నానిబాబు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు,జగ్గంపేట సర్పంచ్ బందారు రాజా,కాపవరపు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంపీటీసీలు,తాజా మాజీ సర్పంచులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముదునూరి మురళీ కృష్ణంరాజుకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.నాయకులు,కార్యకర్తలతో ధర్మవరం గ్రామంలో సందడి నెలకొంది.

# తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో యూడిసి కి వినతి




**బెల్లంపల్లి ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 10న కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఎస్కేయం పిలుపుమేరకు జైల్ భరో కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొనుట గురించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అబ్బోజు రమణ సిఐటియు కమిటీ నాయకులు చల్లూరు దేవదాస్ హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు సౌకర్యాలపై దాడి చేస్తూ యజమానులకు ప్రయోజనం కలిగించే విధంగా 2025 నవంబర్ 21న నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందన్నారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసింది వీటివల్ల కార్మికులు ఉద్యోగులపై పని భారం పెరుగుతుందని,జీతభత్యాలు పెరగవని,ఉద్యోగ భద్రత ఉండదని,సంక్షేమ పథకాల అమలు నీరు గారుతుందని వీటిని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు త్రివంగ వ్యతిరేకిస్తున్నాయన్నారు. వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు.అదేవిధంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశారు దీనివల్ల వ్యవసాయ కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది నూతన విద్యా విధానం వల్ల విద్యారంగం పూర్తిస్థాయి కార్పొరేట్ కరణ అవుతుంది విద్యుత్ సవరణ బిల్లు వల్ల వినియోగదారులపై భారం పడుతుంది ప్రభుత్వ విద్యుత్ రంగం ప్రైవేటుపరం అవుతుంది. రైతుల గిట్టుబాటు ధర ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారు వీటన్నిటికీ నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 2026 ఆగస్టు పదిన జైలు భరో కార్యక్రమానికి పిలుపునిచ్చాయి దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు వివిధ స్కీం లలో పనిచేస్తున్న అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చాయి అందువల్ల తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 10న జరుగు జైలు బరో నిరసన రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు పాల్గొంటారని తెలియజేసారు.అదే విధంగా మంచిర్యాల జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కూడా పాల్గొంటారని తెలియజేస్తున్నామన్నారు.మీరందరూ సహకరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాజరైన వారు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు భానుమతి,సత్యవతి, ధనలక్ష్మి,విజయలక్ష్మి,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రిసర్వే పేరుతో పేద రైతులకు అన్యాయం చేయొద్దు

**వీరన్నగట్టు చెరువు ఆయకట్టు భూములను**

**సాగుదారులకే కొనసాగించాలి:**

**తహసీల్దార్‌కు రైతులతో కలిసి వినతి**





**వెల్దుర్తి ఆగస్టు 03 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ పరిధిలోని వీరన్నగట్టు చెరువు ఆయకట్టు భూములను గత అనేక దశాబ్దాలుగా సాగు చేస్తున్న పేద రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వారి సాగు హక్కులను యథాతథంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు, వీరన్నగట్టు చెరువు చైర్మన్ టి. గోపాల్ గౌడ్ సోమవారం తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. రైతులతో కలిసి వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన ఆయన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 60 సంవత్సరాలకు పైగా ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన పేద రైతులు ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. రైతుల వద్ద పాత పట్టాలు, భూమి శిస్తు (పన్ను) చెల్లించిన రసీదులు, సాగు ఆధారాలు ఉన్నాయని, కాబట్టి ఈ భూములను అటవీ భూములుగా పరిగణించడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీసర్వే ప్రక్రియలో ఈ భూములను ఫారెస్ట్ భూములుగా నమోదు చేసే అవకాశం ఉందనే వార్తలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని గోపాల్ గౌడ్ అన్నారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న పేద రైతుల హక్కులను కాలరాయకుండా, వాస్తవ పరిస్థితులను పరిశీలించి వారి పేర్లపై సాగు కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ అంశంపై ఇప్పటికే తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ టి.బలరాం గౌడ్ సింగల్ విండో చైర్మన్ బొమ్మన రమకాంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని వారు అధికారులను కోరినట్లు వెల్లడించారు.వారి సూచనల మేరకే రైతులందరూ ఏకమై తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. రైతులు మాట్లాడుతూ, తమ కుటుంబాలు తరతరాలుగా ఈ భూములపైనే ఆధారపడి జీవిస్తున్నాయని, రీసర్వే పేరుతో భూములు కోల్పోతే వందలాది కుటుంబాలు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, పాత రికార్డులు, శిస్తు చెల్లింపు ఆధారాలు, సాగు చరిత్రను పరిశీలించి రైతుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శెట్టిబలిజ సామాజిక వర్గాన్ని అనిచివేస్తే సహించం

**కాకినాడ ఆగస్టు 03 (అఖండ భూమి) :** అవినీతి కేసులో శెట్టిబలిజ సామజిక వర్గానికి చెందిన జర్జి చంద్రబాబు నాయుడును 55రోజులు రిమాండ్ లో ఉంచారని కక్షకట్టిన చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడు మాకులాని అణచివేయాలని కంకణం కట్టుకున్నారు. తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు ఆరోపణ కాకినాడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పెద్దింశెట్టి మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడులు కలిసి శెట్టిబలిజ సామజిక వర్గంపై కక్షకట్టిన్నారు అని అయన ధ్వజమెత్తినారు. తెలుగుదేశం పార్టీకి రెండు జిల్లాలో శెట్టిబలిజలు ఎక్కువగా ఉన్నారని, వారికీ టిడిపిలో సముచిత స్థానం కల్పించటలేదని? వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి శెట్టిబలిజలకు 2 ఎంపీలు, 4 ఎమ్మెల్యేలు , 4 ఎమ్మెల్సీలు , అలాగే 1 రాజ్యసభ సీట్లు ఇచ్చారు, అలాగే అనేక ఉన్నత పదవులు ఇచ్చారు అని అయన గుర్తు చేసారు. ముఖ్యంగా రెండు జిల్లాలో ఉన్న శెట్టిబలిజ సామజిక వర్గానికి చెందిన ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసిన మామీద రాజకీయంగా, ఉద్యోగపరంగా కక్షకట్టి వేధిస్తున్నారు అని అన్నారు. అలాగే రెండు ఉభయ గోదావరి జిల్లాలో ఉన్న రెవెన్యూ శాఖలో ఆర్డీవో,ఎమ్మార్వో పోస్టులు, పోలీస్ శాఖలో ఉన్న డిఎస్పీ , సిఐ , ఎస్ ఐ , పోస్టులకు శెట్టిబలిజలకు అవకాశం ఉన్న కానీ వాటిని ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు అని అయన పేర్కొన్నారు. (1) తుని (2) పత్తిపాడు (3) జగ్గంపేట (4) పెద్దాపురం (5)కాకినాడ -2 (6)ముమ్మిడివరం (7) అమలాపురం (8)రాజోలు (9) కొత్తపేట (10) రాజమండ్రి-1 (11) రాజమండ్రి -2 (12) రాజానగరం (13) రంపచోడవరం (14) కొవ్వూరు (15)నిడదవోలు (16) దేందులూరు (17) ఉంగుటూరు (18) తణుకు (19) బీమవరం (20) నరసాపురం (21) ఉండి, (22) పోలవరం ,ఉమ్మడి గోదావరిజిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో కనీసం శెట్టిబలలకు అవకాశం ఇవ్వకుండా చేసారన్నారు .టిడిపిలో మాశెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకులూ ఉన్నారా? లేదా? అలాగే రెవెన్యూ శాఖలో ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయి అధికారులను లూప్ లైన్ కు పంపిస్తున్నారు ,పోలీస్ శాఖలో ఉన్న డిఎస్పీ , సిఐ , ఎస్ ఐ , స్థాయి అధికారులను,అలాగే విజిలెన్స్, టాన్స్ కో, ఇంటెలిజెన్స్, సిఐడి, రైల్వే, మెరైన్, ఈగల్, ఎస్ బి, డిసిఆర్బీ, వంటి లూప్ లైన్ మా శెట్టిబలిజ సామజిక వర్గానికి చెందిన అధికారులను పెట్టి మా కులాన్ని చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయుడులు కలిసి రాజకీయంగా, ఉద్యోగపరంగా మీరు చేస్తున్న అణచివేత అంత ఈ రెండు జిల్లాలో ఉన్న శెట్టి బలిజలందరు చూస్తున్నారు. ముఖ్యంగా గీత కులాలకు మద్యం షాపులు ఇచ్చారు. కానీ ఆ షాపులను సిండికేట్ లోకి తీసుకొని వాటిని కూడా మాకు లేకుండా చేశారూ అని పెద్దింశెట్టి వాపోయారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలో మా సత్తా చూపించి మీమనల్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరలోని ఉన్నాయి అని పెద్దింశెట్టి హెచ్చరించారు..



# సామాన్య ప్రజలపై కక్షగట్టిన ప్రభుత్వాలు



అబద్ధాలతో అమాయక ప్రజలను నమ్మించి ఎన్నికలలో గెలిచాక ఊసరవెల్లులు కూడా సిగ్గుపడేటట్టు ఈ నాయకులు ఎందుకు తయారవుతున్నారు? వారిలో కనీస మానవ విలువలు లేకనా, లేక ప్రజల బుద్ధి మందగిస్తున్నదా? దీనికి ఏది కారణమైనా, బలయ్యేది మాత్రం నిస్సహాయులైన సామాన్య ప్రజలే! ప్రస్తుతం మన దేశ పరిస్థితి గమనిస్తే ఈ నరబలి ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తుంది. గుజరాత్‌ను అప్రతిహతంగా మూడు సార్లు గెలిచి పాలించిన ప్రస్తుత ప్రధానమంత్రి పాలన ఆ రాష్ట్రంలో ఎలా జరిగిందో ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు దేశంలో చేస్తున్నట్టే ప్రజాధనం కోట్లల్లో ఖర్చుపెట్టి మోదీ మానియా సృష్టించి తప్పుడు ప్రచారాలు చేసి ఉంటారాయన. సాంకేతికత అభివృద్ధిని స్వార్థ ప్రయోజనాలకు ఎలా ఉపయోగించుకోవచ్చో పాశ్చాత్య రాజకీయ నాయకులు మన ప్రధానమంత్రి దగ్గర నేర్చుకోవాలి.

అసలు ఇది మౌఖికంగా మొదలుపెట్టినది ఆయన కంటే సీనియర్‌ని, యాభై ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్నవాడినని ప్రచారం చేసుకునే నారా చంద్రబాబు నాయుడు. పదే పదే చెయ్యని పనులు తానే చేశానని చెప్పడంతో దేశంలో, రాష్ట్రంలో నిరక్షరాస్య, అమాయక పల్లెటూరి ప్రజలు, ఆయన వలన లబ్ధి పొందిన ఇతర అక్రమ వ్యాపారాలు చేసేవాళ్లూ నమ్మే పరిస్థితి వస్తుంది. నిన్న మొన్న కడపలో బాబు చేసిన ప్రసంగం విన్నాం. తను 1999 నుంచీ 2004 వరకు వేసిన పునాదుల మీద కేసీఆర్ నడిచి తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించగలిగారని పాపం ఆ అమాయక ప్రజలకు చెప్పారు. మానవ చరిత్రలో ఇప్పటిదాకా అత్యంత ధనవంతుడు హైదరాబాద్ రాష్ట్ర అధిపతి నిజాం అన్న సంగతి పాపం ఆంధ్ర ప్రాంతం వారికి ఏమి తెలుస్తుంది? అయితే ఇప్పుడున్న భారతదేశ రాజకీయ నాయకులలో బాబు గారు అత్యంత ధనవంతుడన్న విషయం అందరికీ తెలిసిందే! మరి 1978లో రాజకీయాలలో అడుగుపెట్టినప్పుడు ఈయన ఉమ్మడి ఆస్తి రెండెకరాలు మాత్రమే ఉన్నవాడు.

బాబు సంపద తాను అధికారంలో ఉన్న పద్నాలుగేండ్లలోనే సంపాదించారన్నది తేటతెల్లం, ఎలా సంపాదించాడో అన్నదానికి మనకు రుజువులు దొరకకపోయినా! ప్రస్తుతం మోదీ, అదానీ, అంబానీ సాలెగూడు ప్రజలను కీటకాలని చేసి మింగేస్తుందన్న విషయాలు ఒక్కొక్కటీ బయట పడుతున్నాయి. 2014 ఎన్నికలకు ఆయన ఇస్తానన్న రూ.15 లక్షల ధనం 11 ఏండ్లయినా ప్రజలకు పైసా కూడా అందలేదు. కానీ, ఈ 11 ఏండ్లలో మోదీ వేల కోట్లు ప్రజా ధనం వెచ్చించి 154 విదేశీయాత్రలు చేశారన్నది మాత్రం సత్యం. పాపం 10 లక్షల డ్రెస్సు, 2 లక్షల నల్ల కళ్లజోడు, ఒక లక్ష రూపాయల బూట్లు ధరించి ఆ యాత్రలు చేసినా ఫలితం దక్కలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారతీయులని నిర్దాక్షిణ్యంగా చంపినా, ఈ విశ్వ గురువు అనుకుంటున్న వారికి ఏ ఒక్క దేశమూ అండగా నిలవలేదు, రష్యాతో సహా. మరి ఈ పదకొండేండ్లు ఇటు ప్రజలకు ఏమి చెయ్యక, అటు విదేశాలలో పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు సంపాదించక ఈయన ఏమి ఉద్ధరించినట్టు? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడం, గెలిచిన విపక్ష నాయకులను భయపెట్టో, డబ్బిచ్చో కొనేయడం తప్ప ఈయన ఏమి సాధించినట్టు. అత్యంత వైవిధ్యం కలిగిన దేశంలో మత విద్వేషాలను రగిలించి, ప్రజలను విడదీయటం, విపక్షాల మీద అధికారం ఉపయోగించి కక్ష తీర్చుకోవటం తప్ప ఈయన ఆత్మకథలో ఇంకేముంటుంది?

ఇక యాభై ఏండ్ల రాజకీయ అనుభవజ్ఞుడు, తెలంగాణలో సర్‌ప్లస్ ధనం దోచుకొని, ఉద్యోగాలు, వ్యాపారాలు, తన వర్గం వారికి దోచిపెట్టి, భూములు ఆక్రమించి, ఏ సంక్షేమమూ తెలంగాణ వారికి రాకుండా జాగ్రత్త వహించి, 58 ఏండ్ల వలస పాలనలో జరిగిన 35 వేల రైతు ఆత్మహత్యలలో సింహభాగం ఆయన పాలనలో జరగగా నేతన్నల కడుపులు మాడ్చి, వేలమంది యువకులను నక్సలైట్ల నెపంతో చంపించి, కేవలం ఆంధ్ర వ్యాపారస్థులను అపర కుబేరులని చేసినది ఈయన ప్రజా పాలనే. రెండు కండ్ల సిద్ధాంతం వల్లిస్తూ, తెలంగాణ అన్న పదాన్ని అసెంబ్లీలో వాడొద్దని నిషేధించిన నియంత ఈయన. పోనీ తెలివి ఉందా అంటే మోసపూరిత విధానాలే కానీ ప్రగతికి కావలసిన మేధ లేదు. మూడేండ్లలో కట్టబడిన తెలంగాణ సచివాలయం లాంటి భవనం తన అమరావతిలో ఒక్కటీ కట్టలేకపోయారు. పదేండ్లలో వెనుకబడిన తెలంగాణ అని ముద్రవేసిన ఈ రాష్ట్రం ఒక మేధావంతుడి చేతిలో అన్నిరంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది.

ఇక మన రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి మోసపూరిత విధానాలలో చంద్రబాబు గురుకులంలోనూ, కక్ష సాధింపు విధానాలలో గుజరాతీ గురుకులంలోనూ ఉన్నతస్థాయి శిక్షణ పొందిన నాయకుడు. సామాన్య ప్రజలను పీడించటానికి బహుశా ఏ నియంతకూ ఈయనకు వచ్చినన్ని ఆలోచనలు వచ్చి ఉండవు. చెరువుల పరిరక్షణ పేరిట బీదవారి ఇండ్లు కూల్చడం, ట్రాఫిక్ నియంత్రణ కోసమని చిరు వ్యాపారులను తరిమెయ్యడం, స్వపక్ష నాయకులను కాపాడుతూ, విపక్ష నాయకుల నిర్మాణాలు కూల్చేయటం, పచ్చని పొలాలలో ఫార్మా కంపెనీ పేరిట విధ్వంసం, ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీల కోసం బక్క రైతుల భూములు లాక్కోవటం, బడుగు రైతుల భూములలో గోశాలలు వంటివి సామాన్యులకు ప్రత్యక్షంగా నష్టం కలిగిస్తే, కాళేశ్వరం వంటి ప్రాజెక్టును బద్నాం చేసి, ఇతర ప్రాజెక్టులు పూర్తిచెయ్యకుండా, తెలంగాణను అత్యంత నష్టపరిచే బనకచర్ల వంటి ప్రాజెక్టుల మీద, నీటి చౌర్యం మీద నోరు మెదపకపోవటం తెలంగాణ వ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయి. ఓ వైపు అడుక్కు తినాల్సిన పరిస్థితి అంటూనే ప్రపంచ అందాల పోటీలు, రాష్ట్రంలో కరెంటు ఇవ్వకుండా ఎక్కడో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు విద్యుత్తు ప్లాంట్లు పెడతామనడం ఏ రకమైన తెలివో ప్రజలే తేల్చుకోవాలి

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు.

మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు. కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసింద్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు




భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం.

ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు.డాలర్ రూ.80కి అటీటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో తెలిస్తే..



జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది. కలబంద ఎన్నో సుగుణాలు ఉన్న ఔషధ మ్మొక్క. కలబందలోని విటమిన్ %దీ, జ, జు%, ఫోలిక్ యాసిడ్ వంటి అనేక పోషకాలు ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మెరుగైన ఫలితాలు ఉంటాయి. కలబంద రసం మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పని చేస్తుంది. శరీరంపై ఏర్పడే గాయాలు మాన్పించే గుణాలు కలబందలో ఉన్నాయి. ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. కలబంద గుజ్జు, కొబ్బరి నూనెను కలిపి జుట్టుకు పట్టిస్తే ఎంతో మృధువుగా తయారవుతుంది. తలలో చుండ్రు వదిలిపోతుంది. కలబందలోని పోషకాలు, ఎంజైములు, అమైనో యాసిడ్స్, ఖనిజాలు అధిక బరువును తగ్గిస్తాయి. ప్రతిరోజూ గ్లాస్ నీటిలో 20 శాతం అలోవెరా గుజ్జును కలిపి తాగాలి. ఇది ఎంతో మేలు చేస్తుంది. కడుపులోని కొవ్వు, చెడుపదర్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ క్లీన్ అయిపోతాయి. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంలో అలోవెరా జ్యూస్ సాయం చేస్తుంది. జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది.

## లేట్ నైట్ తినే అలవాటా.. వెంటనే మార్చుకోండి..
## లేదంటే ఈ 5 వ్యాధులు జీవితాంతం వెంటాడతాయి..



గత కొన్నేళ్ళ క్రితం వరకూ తినడం, నిద్రపోవడం పని చేయడం ఇలా ప్రతి విషయంలోనూ కొన్ని నియమాలున్నాయి. రాత్రి త్వరగా తిని.. త్వరగా నిద్రపోవడం.. తెల్లవారుజామునే నిద్ర లేవడం చేసేవారు. అయితే మారిన కాలంతో పాటు జీవన శైలిలో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఇప్పుడు తినడానికి, నిద్రపోవడానికి.. నిద్ర లేవడానికి కూడా సమయం సందర్భం లేదు. ఎప్పుడు బడితే అప్పుడు చేస్తున్నారు. అయితే ఆలస్యంగా తినడం అలవాటు మీకుందా.. ఈ అలవాటు ఎంత ప్రమాదమో ఈ రోజు తెలుసుకుందాం.. నేటి మనిషి జీవితం ఉరుకుల పగురులతో సాగుతోంది. కాలంతో పోటీ పడుతూ మనషి జీవిస్తున్న తరుణంలో జీవన శైలిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దినచర్యలో కూడా మార్పులు జరుగుతున్నాయి. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా తినడం చాలా మందికి అలవాటుగా మారింది. దీనికి కారణం పని భారం లేదా అధిక చదువుల ఒత్తిడి అని అని కూడా చెప్పవచ్చు. మనం ఎటువంటి టైమ్ టేబుల్ లేకుండా వివిధ కారణాల వల్ల తినే అలవాటులో విపరీతమైన మార్పులు వచ్చాయి. భోజనం చేయడానికి సమయం లేకపోతే..రాత్రి భోజనం ఆలస్యంగా తింటున్నారని నిపుణులు అంటున్నారు. అయితే ఇలా ఆలస్యంగా తినడం వలన ఆరోగ్యానికి స్లో పాయిజన్ గా ఆ ఆహారం మారుతుందని మీకు తెలుసా?

### ఆలస్యంగా తినడం వల్ల నిద్ర నాణ్యతపై ప్రతికూల ప్రభావం

రాత్రి 8 గంటల తర్వాత తినడం వల్ల శరీరం జీర్ణక్రియ, హార్మోన్ల సమతుల్యత , నిద్ర నాణ్యతపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణుల చెబుతున్నారు. సమయానికి ఆహారం తినకపోవడం వలన అనేక వ్యాధులకు కారణమవుతుంది. ఆలస్యంగా తినడం వల్ల కలిగే నష్టాలు.. దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం.

### ఆలస్యంగా తినడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి?

జీర్ణవ్యవస్థపై ప్రభావాలు: రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరంలో జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. భోజనం చేసిన వెంటనే నిద్రపోయినప్పుడు.. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, దీనివల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. బరువు పెరగడం ఖాయం: రాత్రి ఆలస్యంగా భోజనం చేసినప్పుడు శరీరం ఆ ఆహారాన్ని జీర్ణం చేయడనికి బదులుగా కొవ్వుగా నిల్వ చేయడం ప్రారంభిస్తుంది. ఇది వేగంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. ముఖ్యంగా బొడ్డు, నడుము దగ్గర కొవ్వు పెరుగుతుంది.

### ఈ పరిహారాలు చేసి చూడండి.. లక్ష్మీదేవి అనుగ్రహం మీ సొంతం

నిద్ర లేమి సమస్య: రాత్రి సమయంలో అధిక మొత్తంలో ఆహారం తినడం వల్ల శరీరంలో జీర్ణక్రియ ప్రక్రియ కొనసాగుతుంది. ఇది గాఢ నిద్రను నిరోధిస్తుంది. తరచుగా మేల్కొనడం, విశ్రాంతి లేకపోవడం లేదా నిద్రలేమి వంటి సమస్యలు కూడా సంభవించవచ్చు. మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం: ఆలస్యంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యత చెందుతుందని , ఇన్సులిన్ ప్రభావం తగ్గుతుందని, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట: రాత్రి ఆలస్యంగా భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వలన కడుపులో ఆమ్లం పెరుగుతుంది. ఇది గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది. మంచి ఆరోగ్యం కోసం ఏమి చేయాలంటే రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య భోజనం చేయండి. తిన్న తర్వాత కనీసం 2 గంటల వరకూ నిద్రపోవద్దు. అంటే తిన్న ఆహారానికి.. నిద్రకు మధ్య రెండు గంటల గ్యాప్ ఉండేలా చూసుకోండి. రాత్రి సమయంలో కిచిడి, గంజి లేదా కూరగాయల సూప్ వంటి తేలికైన , సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినండి. రాత్రి కెఫిన్ , చక్కెర కలిగిన ఆహారాలకు దూరంగా ఉండండి. దినచర్యలో యోగా, నడక, వ్యాయామం చేర్చుకోండి. రాత్రి భోజనం తర్వాత 10-15 నిమిషాలు నడవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది

## ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం..
## ఈ మొక్క ఇంట్లో పెంచితే పైసలు మస్తుగా వస్తాయి..!



వాస్తు నిపుణులు చెప్పినట్లు మందార పువ్వుకు దైవశక్తిని ఆకర్షించే శక్తి ఉంటుంది. ఈ మొక్కను పెంచడం వల్ల ఇంట్లో ఉండే దోషాలు పోతాయని నమ్మకం. ముఖ్యంగా ఈ మొక్కను తూర్పు లేదా ఉత్తర దిశలో పెంచితే మంచిదని చెబుతారు. ఈ రెండు దిశలు అదృష్టాన్ని ఆకర్షిస్తాయని వాస్తులో భావిస్తారు. మందార పూలు సాధారణంగా పల్లెటూళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇప్పటికీ చాలా పల్లెటూరి ఇళ్లలో ఇవి నెమ్మదిగా పెరుగుతూ.. ఇంటిని శుభంగా ఉంచే మంచి చిహ్నంగా ఉన్నాయి. ఈ మొక్కను ఇంట్లో పెంచడం వల్ల లక్ష్మీ కటాక్షం లభిస్తుందని నమ్ముతారు. అయితే మొక్క ఎండిపోకుండా తరచుగా నీరు పోస్తూ జాగ్రత్తగా పెంచాలి. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు.. అప్పుల్లో కూరుకుపోయిన వారు ఈ మందార మొక్కను ఇంట్లో పెంచితే దోషాలు తగ్గుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా శుక్రవారం రోజున మీ ఇంట్లో డబ్బు నిల్వ చేసే చోట మందార పూలను ఉంచి.. గణపతిని దుర్గాదేవిని ధ్యానిస్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం. ఈ పనిని 7 రోజులపాటు రోజూ చేస్తే డబ్బు సమస్యలు దూరమవుతాయట. కుటుంబ సంబంధాల్లో గొడవలు, తారసాలు జరుగుతున్నప్పుడు బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి మందార పువ్వుతో ఒక పరిష్కారం ఉంది. మీరు నిద్రపోయేటప్పుడు తల కింద పెట్టుకునే దిండు కింద ఈ పువ్వును ఉంచి నిద్రపోండి. ఇది మనసును ప్రశాంతంగా ఉంచి సంబంధాలను మెరుగుపరుస్తుందని నమ్మకం. ఇంట్లో శాంతి కోరే వారు రాత్రివేళ రాగి గిన్నెలో నీటితో కలిపి మందార పూలను ఉంచి.. సూర్యోదయం సమయంలో సూర్యుడికి పూజ చేసి ఆ నీటిని ఇంటి చుట్టూ చల్లుకోవచ్చు. ఇది శుభాన్ని పెంచి, చెడు శక్తులను తొలగించడానికి సహాయపడుతుంది. ఈ విధంగా వాస్తు ప్రకారం మందార మొక్క ఇంట్లో ఉండటం వల్ల ఆధ్యాత్మిక శక్తిని కలగజేయడమే కాకుండా.. డబ్బుకు సంబంధించిన ఇబ్బందులను తగ్గించే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. మన ఇంట్లో పచ్చదనం, అందం, మంచి వాతావరణాన్ని తీసుకురావడంలో ఈ మొక్క ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559